RNI NO : APTEL/2022/82921. TGTEL/26/A3256

మహాని

నిజం మా నైజం

న్యూస్ తెలుగు దిన పత్రిక

శుక్రవారం 13 నవంబర్ 2026 | ఎడిటర్ : ఈధ సుజాత | సంపుటి : 13 | సంచిక : 168 | పేజీలు : 8 | వెల : 4/-

Circulated by Hyderabad, Khammam, Medak, Sangareddy, Siddipet, Nalgonda Ananthapur, Kadapa, Chittor, Vishakapatanam

విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న మహాన్ న్యూస్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 76740 77551

దరఖాస్తుల పరిష్కారంలో జాప్యం వద్దు



- 22ఏ దరఖాస్తుల్లో ఒక్కటీ పెండింగ్‌లో ఉండొద్దు..
- కలెక్టర్లకు మంత్రి పొంగులేటి ఆదేశం!
- భూ సమస్యలకు శాశ్వత పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం
- జీవో 118, 76 అమలులో వేగం పెంచాలి.. వారానికోసారి సమీక్షలు
- యూఎల్‌సీ భూములపై వారం రోజుల్లో నివేదిక ఇవ్వాలి

హైదరాబాద్

ఏళ్ల తరబడి అపరిష్కృతంగా ఉన్న 22ఏ భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. 22ఏ నిషేధిత జాబితాలో ఉన్న భూములకు సంబంధించిన దరఖాస్తులను యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలని, ఒక్క దరఖాస్తు కూడా పెండింగ్‌లో ఉండకూడదని కలెక్టర్లను ఆదేశించారు. ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను క్షేత్రస్థాయిలో - మిగతా3లో



వ్యవసాయ రంగంలో ఆధునిక విప్లవం రావాలి..

అప్పుడే వికసిత్ భారత్ సాధ్యం

- సాగును స్మార్ట్‌గా మార్చాలి.. రైతులకు మరింత సాధికారత కల్పించాలి
- వ్యవసాయ ఎగుమతుల విలువ రూ.4 లక్షల కోట్లకు పైనే.. అనుబంధ రంగాల్లోనూ భారీ వృద్ధి
- పాల ఉత్పత్తి 70 శాతం పెరిగింది.. మత్స్య సంపద, కోళ్ల పరిశ్రమలోనూ పురోగతి

ప్రజారోగ్యానికి పెద్దపీట

- డిసెంబర్‌లోగా ఉస్మానియా ఆస్పత్రి నిర్మాణం పూర్తి చేయాలి..
- సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశం!
- జూన్ 2 నాటికి మూడు టిమ్స్ ఆస్పత్రులు అందుబాటులోకి రావాలి
- ఒకేసారి నియామకాలు.. ఉద్యోగుల బదిలీలకు చర్యలు
- ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఏఐ పర్యవేక్షణతో బయోమెట్రిక్ హాజరు



హైదరాబాద్

రాష్ట్రంలో ప్రభుత్వ వైద్య సేవలను మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. డిసెంబర్ నాటికి ఉస్మానియా ఆస్పత్రి నూతన భవన నిర్మాణాన్ని పూర్తి చేయాలని స్పష్టం చేశారు. వచ్చే ఏడాది జూన్ 2 నాటికి మూడు టిమ్స్ (తెలంగాణ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్) ఆస్పత్రులను పూర్తిస్థాయిలో ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. వైద్యారోగ్యశాఖపై ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షలో సీఎం పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు. మూడు టిమ్స్ ఆస్పత్రులకు ఒకేసారి నియామకాలు చేపట్టాలని, - మిగతా3లో

పెట్టుబడులను అడ్డుకునేందుకేనా?



- భారత్ సమ్మిట్‌పై కిషన్‌రెడ్డి తీవ్ర విమర్శలు..
- కాంగ్రెస్‌ది భారత వ్యతిరేక వైఖరి!
- ప్రభుత్వ నిధులతో కాంగ్రెస్ కార్యక్రమం ఎలా నిర్వహిస్తారు?
- దేశంపై విషం చిమ్మే వారికి వేదిక కల్పించడం దురదృష్టకరం
- రాహుల్ గాంధీకి విజన్ లేదు.. పెట్టుబడులను అడ్డుకునే ప్రయత్నమంటూ ఆరోపణలు

న్యూఢిల్లీ

హైదరాబాద్‌లో తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రతిష్ఠాత్మక 'భారత్ సమ్మిట్'పై కేంద్ర మంత్రి, తెలంగాణ బీజేపీ నేత కిషన్‌రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. ప్రభుత్వ నిధులతో కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాన్ని ఎలా నిర్వహిస్తారని ప్రశ్నించారు. దేశంపై విషం చిమ్మే వ్యక్తులకు ఈ సమ్మిట్ వేదికగా మారడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. భారత్ సమ్మిట్ పేరుతో దేశ ప్రతిష్ఠను దెబ్బతీసే ప్రయత్నాలు జరుగుతున్నాయని కిషన్‌రెడ్డి ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ తన రాజకీయ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని విమర్శించారు. దేశ ప్రయోజనాలకు విరుద్ధమైన భావజాలాలకు వేదిక కల్పించడం సరైన విధానం కాదని అభిప్రాయపడ్డారు. రాహుల్ గాంధీకి దేశ అభివృద్ధిపై - మిగతా3లో

బంగాళాఖాతంలో మరో అల్పపీడనం..

- ఏపీ, తమిళనాడు తీరాలకు వర్ష ముప్పు!
- నవంబర్ 13న అల్పపీడనం..
- 15 నాటికి వాయుగుండంగా బలపడే అవకాశం
- తుపానుగా మారితే 'అక్వాన్'గా నామకరణం..
- తీరం దిశపై ఇంకా స్పష్టత లేదు
- ఉత్తరాదిలో ఇంకా మొదలుకాని చలి తీవ్రత

దక్షిణాది రాష్ట్రాల్లో వర్షాలు..



వాషింగ్టన్‌లో కాల్పులు.. వైట్ హౌస్ సమీపంలో మరోసారి కలకలం

మరో ఐదు నగరాల్లో ఇందిరమ్మ టవర్లు

- డిసెంబర్ 5లోగా దరఖాస్తు చేసుకోండి!
- అల్పాదాయ కుటుంబాలకు 2,400 ఫ్లాట్లు.. రూ.204 కోట్లతో నిర్మాణం
- రూ.10 వేల డిపాజిట్‌తో మీ సేవలో దరఖాస్తు
- ఒక్కో ఫ్లాట్ ధర రూ.8.5 లక్షలు.. లాటరీ ద్వారా లబ్ధిదారుల ఎంపిక

హైదరాబాద్

రాష్ట్రంలో సొంతింటి కలను నెరవేర్చేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ టవర్ల నిర్మాణాన్ని మరో ఐదు నగరాలకు విస్తరిస్తోంది. నిజామాబాద్, నల్గొండ, మహబూబ్‌నగర్, వరంగల్, హనుమకొండ నగరాల్లో అల్పాదాయ కుటుంబాల కోసం ఫ్లాట్లు నిర్మించేందుకు లబ్ధిదారుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. ఈ మేరకు తెలంగాణ హౌసింగ్ బోర్డు దరఖాస్తుల స్వీకరణకు - మిగతా3లో



లోక్‌సభ స్థానాల పెంపునకు కేంద్రం కసరత్తు



- ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలకు సన్నాహాలు!
- మహిళా రిజర్వేషన్ల అమలే లక్ష్యంగా రాజ్యాంగ సవరణకు యత్నం
- 850 వరకు లోక్‌సభ స్థానాల పెంపుపై ప్రతిపాదనలు..
- దక్షిణాది రాష్ట్రాల ఆందోళనలకు భరోసా ఇచ్చేలా కొత్త ముసాయిదా?
- బిల్లుకు మూడింట రెండొంతుల మెజారిటీ అవసరం..
- సంఖ్యాబలం తమకు ఉందంటున్న ప్రభుత్వ వర్గాలు



శత్రువుకు కోలుకునే అవకాశం ఇవ్వొద్దు

- ఆకస్మిక దాడులను తిప్పికొట్టాలి
- ఆధునిక యుద్ధ తంత్రాలకు అనుగుణంగా త్రివిధ దళాలు సిద్ధం కావాలి
- డ్రోన్లు, క్షిపణులు, సైబర్ దాడులపై ప్రత్యేక వ్యూహాలు అవసరం
- ఆపరేషన్ సింధూర్‌లో ఐఏఎఫ్ పనితీరుపై రక్షణ మంత్రి ప్రశంసలు

గూఢచర్యం నెపంతో టెక్నాలజీ దిగ్బంధం.. అమెరికాపై నిప్పులు చెరిగిన చైనా

- ఎన్విడియా సీఈవోపై గూఢచర్యం ఆరోపణలను ఖండించిన చైనా
- టెక్నాలజీ ఆంక్షల కోసమే అమెరికా కుట్రలని బీజింగ్ వ్యాఖ్య
- వివాహేతర సంబంధం ఉన్నా భద్రతా ఉల్లంఘన జరగలేదన్న ఎన్విడియా
- ఈ వ్యవహారంపై ఎఫ్‌బీఐ విచారణ చేస్తోందన్న అధ్యక్షుడు ట్రంప్
- షెన్‌జెన్‌లో వచ్చే వారం జరగనున్న ట్రంప్, జిన్‌పింగ్ కీలక భేటీ

మహాన్ న్యూస్

వడ్ల కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

తెలంగాణ జన సమితి(టీజేఎస్) నియోజకవర్గ ఇంచార్జీ సర్దార్ వినోద్ కుమార

మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక తేదీ :12-11-2026నిర్మల్ జిల్లా ముధోల్ మండల ప్రతినిధి కత్తి దశరథ్. ముధోల్ మండలంలో గ్రామం రువ్వి లోప్రభుత్వం ఐకెపి వెలుగు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని రువ్వి గ్రామ పంచాయతీలో స్థానిక సర్పంచ్ సర్దార్ కునాల్ తో కలిసి ప్రారంభించిన సందర్భంగా సర్దార్ వినోద్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏ గ్రేడ్ ధాన్యాన్ని క్వింటాల్ కు 2461,బి గ్రేడ్ ధాన్యాన్ని క్వింటాల్ కు 2441మద్దతు ధరను ప్రభుత్వం ప్రకటించిందని తెలిపారు ప్రభుత్వం ప్రతిష్టాత్మకశీగా రైతులు పండించే ప్రతి గింజను కొనాలనే సంకల్పంతో ఐకెపి ఆద్వర్యంలో సెంటర్లు ఏర్పాటు చేసి ప్రభుత్వం పంటను కొనుగోలు చేస్తుందని సన్న రకాల ధాన్యానికి క్వింటాల్ కు 500 రూపాయలు అదనంగా బోనస్ ను అందిస్తుందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రైతు సంక్షేమశీ కోసం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఐకెపి ఏపీవో గురుచరణ్, ఐకెపి జజ గంగారెడ్డి, అప్పల సరిత స్థానిక ఉప సర్పంచ్ ఎస్ దిగంబర్, మాజీ ఉప సర్పంచ్ జాదవ్ పీరుసింగ్, వార్డు సభ్యులు తోకల రాజు, రైతులు పెద్దకాపు దేవన్న, ముడుగుల సత్యనారాయణ, రాథోడ్ కిషన్, మధ్యల అర్జున్, సర్రోల్ల సంజీవ్, నక్క హనుమంతు, మధుకర్, సర్దార్ సంతోష్, సాయి కుమార్ ముద్ద దిగంబర్, ముడుగుల యోగేష్, సాయిలు సాయినాథ్, గంగాధర్, రాములు, పండిత్ గ్రామప్రజలు పాల్గొన్నారు..



మదన్ మోహన్ మాల వియా గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్

మదన్ మోహన్ మాల వియా గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పి శివ సిద్ధాంతం ప్రకటిస్తూ జననము 25 డిసెంబర్ 1861 రోజున మరణము 12 నవంబర్ 1946 రోజున స్వాతంత్ర సమరంలో తన పాత్రకు ప్రసిద్ధి చెందిన ఒక భారతీయ పండితుడు విద్యాసంస్కర్త మరియు కార్యకర్త ఆయన భారత జాతీయ కాంగ్రెస్ అఖిలభారత హిందూ మహాసభ వ్యవస్థాపకుడు ఆయనను పండిత్ అని పిలిచేవారు ఇది ఒక గౌరవ వేడుతూ మాలవ్య భారత దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మక విశ్వవిద్యాలయంలో ఒకటైన బనారస్ హిందూ విశ్వవిద్యాలయం వ్యవస్థాపకుడిగా ప్రసిద్ధి చెందినాడు బనారస్ హిందూ విశ్వవిద్యాలయం 3వ వైస్ ఛాన్సలర్ పదవీకాలం 29 నవంబర్ 1919 నుండి 20 ఆగస్టు 1939 వరకు భారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడు పదవీకాలం 1909 నుండి 19 వరకు తర్వాత 1918 వరకు తర్వాత 1932 నుండి 1933 వరకు పదవిలో ఉన్నాడు వ్యక్తిగత వివరాలు పుట్టింది 25 డిసెంబర్ 1861 రోజున అలహాబాద్ వాయువ్య ప్రావెన్సీ బ్రిటిష్ ఇండియా నేటి ప్రయాగ్రాజ్ ఉత్తరప్రదేశ్ భారతదేశం మరణము 12 నవంబర్ 1946 వయస్సు 84 సంవత్సరంలో మరల స్థలము అలహాబాద్ యునైటెడ్ ప్రొవెన్సెస్ బ్రిటిష్ ఇండియా ప్రస్తుతం ప్రయాగ్రాజ్ ఉత్తరప్రదేశ్ రాష్ట్రం భారతదేశంలో పార్టీ కాంగ్రెస్ నేషన్ లిస్ట్ పార్టీ అఖిల భారతీయ హిందూ మహాసభ రాజకీయ అనుబంధాలు భారత జాతీయ కాంగ్రెస్ పూర్వం జీవిత భాగస్వామి కుమారి కుందన్ దేవి మాల సంతానం ఆరుగురు గోవింద్ మాలివ్యతో సహా విద్య కలకత్తా విశ్వవిద్యాలయం వృత్తి రాజకీయ వేత్త రాజకీయ నాయకుడు విద్యావేత్త పాత్రికేయుడు న్యాయవాది అవార్డులు భారతరత్న 2015 మరణానంతరం మాలవ్య భారతీయులలో ఆధునిక విద్యను ప్రోత్సహించడానికి కృషిచేసి 1915 బిహెచ్ యు చట్టం ప్రకారం 1916 లో వారణాసిలో వారణాసి హిందూ విశ్వవిద్యాలయాన్ని బి హెచ్ యు స్థాపించినాడు ఇది ఆసియాలోనే అతిపెద్ద నివాస విశ్వవిద్యాలయం మరియు ప్రపంచంలోనే అతిపెద్ద వాటిలో ఒకటి ఇందులో ప్రపంచవ్యాప్తంగా కలలు వణిజ్యం శాస్త్రాలు ఇంజనీరింగ్ భాషా శాస్త్రం ఆచారాలు వైద్యం వ్యవసాయం దర్శన కలలు న్యాయశాస్త్రం నిర్వహణ మరియు సాంకేతిక విభాగాలకు చెందిన, 40,000, వెయ్యిల మందికి పైగా విద్యార్థులు ఉన్నారు ఆయన 1919 నుండి 138 వరకు వనరసిందో విశ్వవిద్యాలయానికి వైస్ ఛార్లర్ గా పని చేసినాడు మాలవ్య భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ వ్యవస్థాపకులలో ఒకరు అతను 1919లో అలహాబాద్ నుండి ప్రచురితమైన ది లీడర్ అనే అత్యంత ప్రభావంతమైన ఆంగ్ల వార్తాపత్రికకు స్థాపించినాడు అతను 1924 నుండి 1946 వరకు హిందుస్థాన్ టైమ్స్ చైర్మన్ గా కూడా పనిచేశాడు అతని ప్రయత్నాల ఫలితంగా 1936లో హిందుస్థాన్ దైనిక్ అనే పేరుతో దాని హిందీ సంచిక ప్రారంభించబడింది మాలవ్యకు 2014 డిసెంబర్ 24న ఆయన , 153 వ రోజున పుట్టినరోజుకు ఒకరోజు ముందు భారతదేశపు అత్యున్నత పౌర పురస్కారమైన భారతరత్నను మరణ అనంతరం ప్రదానం చేసినారు రాజకీయ జీవితం మాలవ్య 18 86లో కలకత్తాలో జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ సమావేశంలో ప్రసంగంతో తన రాజకీయ జీవితాన్ని ప్రారంభించాడు మాలవ్య తన కాలంలోని అత్యంత శక్తివంతమైన రాజకీయ నాయకులు ఒకరిగా ఎదిగినాడు నాలుగు సార్లు కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికయ్యాడు డిసెంబర్ 1886లో దాదాభాయ్ నోరూరించే అధ్యక్షా కలకత్తాలో జరిగిన రెండవ భారత జాతీయ కాంగ్రెస్ సమావేశానికి మాలవ్య హాజరయ్యారు అక్కడ ఆయన మండలలో ప్రాతినిధ్యం అనే అంశంపై మాట్లాడినాడు ఆయన ప్రసంగం దాదాభాయిని మాత్రమే కాకుండా అలహాబాద్ సమీపంలోని స్టేట్ పాలకుడైన రాజా రామ్ శీనును కూడా ఆకట్టుకుంది రాజారాం పాల్ సింగ్ హిందుస్థాన్ అనే హిందీ వార పత్రికకు స్థాపించినాడు కానీ దానిని దినపత్రికగా మార్చడానికి తగిన సంపాదకుడి కోసం ఇంకా వెతుకుతున్నాడు , 1887 జూలైలో మాలవ్య పాఠశాల నుండి రాజీనామా చేసి ఆ జాతీయవాద వార్త పత్రికకు సంపాదకుడిగా చేరినారు ఆయన అక్కడ రెండున్నర సంవత్సరాలు ఉన్నారు ఆ తర్వాత తన ఎల్.ఎల్.బి చదువుకోడానికి అలహాబాద్ వెళ్లారు అలహాబాద్ లో ఆయనకు ఇండియన్ ఒపీనియన్ అనే ఆంగ్ల దినపత్రికకు సహా సంపాదకత్వం వహించినాడు తన న్యాయ శాస్త్ర డిగ్రీని పూర్తి చేసిన తర్వాత ఆయన 1891 లో అలహాబాద్ జిల్లా కోర్టులో న్యాయవాద వృత్తిని ప్రారంభించి డిసెంబర్ 1893 నాటికి అలహాబాద్ హైకోర్టుకు మారారు మాలవ్య వన్ నైన్ జీరో నైన్ లో భారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడు అయ్యాడు 1918లో మళ్లీ ఆ పదవిని చేపట్టినాడు అతను మితవాద నాయకుడు మరియు, 1916 లో లక్నో ఒప్పందం ప్రకారం



ముస్లింలకు ప్రత్యేక నియోజకవర్గం వ్యతిరేకించినాడు మహా మన బిరుదులు మహాత్మా గాంధీ అతనికి ప్రధానం చేశారు విద్యా సామాజిక సేవా కార్యక్రమాలకు సేవ చేయాలనే తన సంకల్పాన్ని నిర్వహించుకోవడానికి మాలవ్య 19 11 లో తన న్యాయవాద వృత్తిని త్యాదించినాడు ఈ ప్రతిజ్ఞ చేసినప్పటికీ ఒక సందర్భంలో చోరీ చోవ్రా కేసులో , 177 మంది స్వాతంత్ర సమరయోధులకు ఉరిశిక్ష విధించినప్పుడు ఆయన కోర్టు ముందు హాజరై 156 మంది స్వాతంత్ర సమరయోధులను నిర్దోషులుగా విడుదల చేయించాడు సమాజ మద్దతుతో జీవిస్తానన్న తన ప్రతిజ్ఞకు కట్టుబడి ఆయన తన జీవితాంతం సన్యాస సంప్రదాయాన్ని అనుసరించినాడు ఈరోజు మాలవ్య గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తూ సిద్ధాంతి రెడ్డి సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య పోరు పంపి సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భారత టీచర్స్ కి జేపీసీ గౌరవ అధ్యక్షుడు మరియు బీసిఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం మరియు 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు పొందిన కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరివాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి అలుపెరుగనియోధుడు బిసి ఉద్యమ నాయకుడు మీ అందరికీ సుపరిచితుడు మీ అభిమాన నాయకుడు మీ కర్నాటి

ఎల్బీనగర్ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో దసరా మేళ కార్యక్రమం వనస్థలిపురం జింకల పార్కులో జరిగిన కార్యక్రమంలో పద్మశాలి పులి జెండాను ఆవిష్కరిస్తున్న కర్నాటి

వనస్థలిపురం జింకల పార్కు నందు జరిగిన ఎల్బీనగర్ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మన పద్మశాలి ముద్దుబిడ్డ మాజీ మంత్రివర్యులు స్వాతంత్ర సమరయోధులు మరియు తెలంగాణ కోసం తెగించి కొట్లాడిన 97 సంవత్సరముల కొండా లక్ష్మణ్ బాపూజీ గారు వారి హాయంలో మన పద్మశాలి జాతి జెండా పులి గుర్తును వారి హస్తములచే రూపొందించిన పద్మశాలి పులి జెండా ఆ పులి జెండాను ప్రతి సంవత్సరం మన పద్మశాలి సమాజం మన నేత సమాజం మన చేనేత సమాజం ఎల్బీనగర్ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే దసరా మేళ కార్యక్రమంలో మన జాతి జెండాను నేత జెండాను చేనేత జెండాను ఆవిష్కరించి ఆ కార్యక్రమాన్ని నిర్వహించడం ఆనవాయితీగా గత 24 సంవత్సరముల నుండి జరుగుతుంది చెప్పడానికి సంతోషిస్తున్నాను. మరి ఈ సంవత్సరం నా హస్తములచే మన పద్మశాలి కులము జెండాను ఎగరవేయడం నా అదృష్టంగా భావిస్తున్నాను మరి ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నవారు ఎల్బీనగర్ పద్మశాలి సంఘం సభ్యులు మరియు ఎల్బీనగర్ పద్మశాలి సంఘం ముఖ్య సలహాదారులు నేను అనగా కర్నాటి మనోహర్ ను నా హస్తములచే ఆ జెండాను ఆవిష్కరించడం జరిగింది మరియు ప్రతి సంవత్సరం అత్యంత వైభవంగా నెల రోజులు శ్రమించి శ్రమకు ఓడ్చి ప్రతి ఒక్క రాజకీయ నాయకుని వద్దకు ప్రతి ఒక్క పద్మశాలి పెద్దల వద్దకు పద్మశాలి కులస్తుల వద్దకు పద్మశాలి కుల బాంధవుల వద్దకు సుమారు ఒక్క నెల రోజులు ప్రతి ఇంటికి ప్రతి గడపకు నిర్విరామంగా కృషి చేసి వందల మందిని వేల మందిని సమకూర్చి ఆ కార్యక్రమాన్ని దిగ్విజయంగా జరుపుతున్న ఎల్బీనగర్ పద్మశాలి సంఘానికి ఆ సంఘం అధ్యక్షుడు నా తమ్ముడు పున్న గణేష్ , సంఘం పెద్దలు గడ్డం లక్ష్మీనారాయణ, మేళ కమిటీ చైర్ పర్సన్ నా తమ్ముడు కౌకుంట్ల రవితేజ, వీరందరికీ నా తరపున ప్రత్యేకమైన ధన్యవాదాలు శుభాకాంక్షలు తెలుపుతూ మీ అందరికీ అన్నగా మీ అందరికీ ఒక ఆదర్శమూర్తిగా మీ అందరిని అభినందిస్తూ మీ అన్న కర్నాటి మనోహర్ మహేశ్వరం, ఈ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న, నా తమ్ముడు బిజెపి రాష్ట్ర నాయకుడు కర్నాటి గార్డెన్ అధినేత కర్నాటి ధనుంజయ , ఆర్కే పురం ఆంజనేయస్వామి దేవస్థాన కమిటీ అధ్యక్షుడు తల్లాటి రమేష్, జిల్లా జగన్నాథం, బాసర అన్నసత్రాల అధ్యక్షుడు నా తమ్ముడు రాపోలు సుధాకర్, మరియు గుర్రం శ్రవణ్ యువ నాయకులు వీరందరూ పాల్గొని ఆ జండా కార్యక్రమంలో నాకు సహకరించిన నా తమ్ముళ్లకు మరియు నా అన్న ఎల్బీనగర్ పద్మశాలి సంఘం భీష్ముడు గడ్డం లక్ష్మీనారాయణ గారికి



అభినందనలు శుభాకాంక్షలు శుభాభివందనాలు తెలుపుతూ ఇంత మంచి కార్యక్రమాన్ని నిర్వహించిన నిర్వాహకులకు ఎల్బీనగర్ పద్మశాలి సంఘానికి మరియు ఎల్బీనగర్ పద్మశాలి మహిళా అధ్యక్షురాలు ఊరుకొండ రమ మరియు రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు గుంటక రూప చాలామంది మహిళ నాయకులు పాల్గొని ఆ కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించినందుకు మహిళలకు యువకులకు యువతులకు విద్యావంతులకు మేధావులకు కవులు కళాకారులకు ఉద్యమకారులకు స్వాతంత్ర సమరయోధులకు నా పద్మశాలి సమాజానికి నా నేత సమాజానికి నా చేనేత సమాజానికి చేయూతనిస్తూ మీ అందరి అభిమాన నాయకుడు మీ కర్నాటి

విద్యుత్ షాక్ తో కంక దుర్మరణం...



(మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక కుబీర్ మండల ప్రతినిధి).తేది: 12-11-2026. నిర్మల్ జిల్లా కుబీర్ మండలంలోని రంగశివుని గ్రామంలో కరెంట్ షాక్ తగిలి కంక మృతి చెందింది.గ్రామానికి చెందిన సీ.హెచ్. సాయినాథ్ కంక పొలంలో మేత మేస్తూ ప్రమాదవశాత్తు ట్రాన్స్ఫార్మర్ కు తాకడంతో విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మరణించింది.మృతి చెందిన కంక విలువ దాదాపు రూ.30 వేలు ఉంటుందని రైతు సాయినాథ్ తెలిపారు.ప్రభుత్వం నష్ట పరిహారం అందించి తమను ఆదుకోవాలని బాధిత రైతు కోరుతున్నారు.

ఏడు సంవత్సరాల్లో భైంసా మున్సిపాలిటీకి 10 మంది కమీషనర్లు...



(మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక). తేది: 12-11-2026. నిర్మల్ జిల్లా భైంసా మున్సిపాలిటీ కమీషనర్లకు పదవీ కాలం కలిసి రావడం లేదు.2019 సంవత్సరం డిసెంబర్ నెల నుండి ఇప్పటి వరకు 10 మంది కమీషనర్లు బదిలీ కాగా, ఏడుగురు మంది వివిధ వివాదాలు, సస్పెన్షన్లు , పోలీసు కేసులు, ఏ.సీ.బీ చర్యలను ఎదుర్కొంటున్నారు. ఇద్దరు అధికారులు,లంచం తీసుకుంటూ ఏ.సీ.బీ.కి పట్టు బడ్డారు.ఇంకొకరు సస్పెన్షన్ కు గురయ్యారు. తాజాగా ఇంచార్జీ కమీషనర్ కూడా రూ.50 వేల లంచం తీసుకుంటూ పట్టుబడడంతో మున్సిపాలిటీలో ఈ వ్యవహారం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

బాసర ట్రిపుల్ ఐటీ లో పరిశుభ్రమైన నీటిని అందించాలి...

నిర్మల్ జిల్లా కలెక్టర్..

(మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక). తేది 12-11-2026. నిర్మల్ జిల్లా బాసర ట్రిపుల్ ఐటీ లో చదువుతున్న విద్యార్థులకు పరిశుభ్రమైన, సురక్షిత తాగునీటిని ఎల్లప్పుడూ అందించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమంలో సమావేశమై నీటి సరఫరా సమస్యలు, ఇతర ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు.నీటి నాణ్యతను పరీక్షించి, శుద్ధి చేసిన నీటిని అందించాలని, కలుషిత ప్రాంతాలను గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. రోజువారీ అవసరాలకు సరిపడా శుభ్రమైన నీటిని సరఫరా చేయాలని ఆదేశించారు.

ఎన్నో ఏండ్ల కళ నిర్మల్ నుండి నందన్ మీదుగా ఓలా వరకు బస్ సౌకర్యం లేక ఇబ్బంది పడ్డ నందన్,

మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక తేదీ :12-11-2026 నిర్మల్ జిల్లా ప్రతినిధి నల్లోల్ల లక్ష్మణ్. బామ్ని, అంబకంటి, కుంటాల మరియు ఓలా ప్రజల సౌకర్యం కోసం ఎన్నో ప్రయత్నాలు చేసి నేడు నందన్ గ్రామ పంచాయతీ ముందు బస్ డ్రైవర్ మరియు కండక్టర్ గారికి సన్మానం చేసిన కూన హేమలత మహేష్, ఉప సర్పంచ్ సతీష్, నరేష్, రవి కుమార్, సాయన్న, భూమన్న హాజరైన గ్రామప్రజలు

మహాన్ న్యూస్

నవంబర్ 21న చెక్ బౌన్స్ కేసుల పరిష్కారానికి ప్రత్యేక లోక్ అదాలత్

-- జి. భవాని చంద్ర

మహాన్ న్యూస్ సంగారెడ్డి ప్రతినిధి నవంబర్ :12

సంగారెడ్డి: జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, సంగారెడ్డి ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా పరిధిలోని అన్ని సంబంధిత న్యాయస్థానాల్లో పెండింగ్‌లో ఉన్న నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంట్స్ చట్టం (చీవస్త్రశీఱుఎశ్రీవ ×అర్‌తీబఎవత్ంూఖీ) సెక్షన్ 138 కింద నమోదైన చెక్ బౌన్స్ కేసుల పరిష్కారానికి 2026 నవంబర్ 21వ తేదీన ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు గౌరవ జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్‌పర్సన్ శ్రీమతి జి. భవాని చంద్ర గారు తెలిపారు. ఈ సందర్భంగా గౌరవ న్యాయమూర్తి గారు ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహణకు సంబంధించిన పత్రికా ప్రకటనను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, చెక్ బౌన్స్ కేసుల కారణంగా అనేకమంది కక్షిదారులు సుదీర్ఘకాలంగా న్యాయస్థానాల చుట్టూ తిరుగుతూ సమయం, డబ్బు ఖర్చు చేస్తున్నారని, అటువంటి కేసులను పరస్పర అంగీకారంతో త్వరితగతిన పరిష్కరించుకోవడానికి లోక్ అదాలత్ ఒక చక్కటి వేదిక అని పేర్కొన్నారు. 1. నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంట్స్ చట్టం సెక్షన్ 138 కింద నమోదైన పెండింగ్ కేసులను రాజీ మార్గంలో పరిష్కరించుకోవడానికి ఈ ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహించబడుతుంది. 2. ఫిర్యాదుదారులు మరియు నిందితులు పరస్పర చర్చలు జరిపి, ఇరువర్గాల అంగీకారంతో కేసులను పరిష్కరించుకోవచ్చు. 3. లోక్ అదాలత్ ద్వారా కేసులు పరిష్కారమైతే సుదీర్ఘ న్యాయ ప్రక్రియ, అనవసర ఖర్చులు మరియు సమయం ఆదా అవుతాయి. 4. కక్షిదారులు తమకు సంబంధించిన చెక్ బౌన్స్ కేసులను రాజీ ద్వారా పరిష్కరించుకోవడానికి ముందుగానే సంబంధిత న్యాయస్థానాలను సంప్రదించాలి. 5. ఇరుపక్షాల మధ్య సుహృద్భావ వాతావరణంలో చర్చలు జరిపి, పరస్పర అంగీకారంతో వివాదాలను పరిష్కరించుకోవడానికి న్యాయ సేవాధికార సంస్థ అవసరమైన సహకారం అందిస్తుంది. 6. లోక్ అదాలత్‌లో ఇరుపక్షాల అంగీకారంతో కుదిరిన రాజీకి చట్టబద్ధమైన గుర్తింపు ఉంటుంది. లోక్ అదాలత్ అవార్డు తుది మరియు ఇరుపక్షాలపై బంధనీయమైనది. 7. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పెండింగ్ కేసుల సంఖ్యను తగ్గించడంతో పాటు న్యాయస్థానాలపై కేసుల భారాన్ని తగ్గించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలి. 8. న్యాయవాదులు తమ క్లయింట్లకు ప్రత్యేక లోక్ అదాలత్ ప్రాముఖ్యతను వివరించి, రాజీకి అవకాశం ఉన్న కేసులను



గుర్తించి పరిష్కారానికి సహకరించాలి. ఈ ప్రత్యేక లోక్ అదాలత్ ద్వారా చెక్ బౌన్స్ కేసుల్లో ఇరుపక్షాలకు త్వరితగతిన న్యాయం అందించడమే ప్రధాన లక్ష్యమని గౌరవ న్యాయమూర్తి గారు తెలిపారు. కావున సంగారెడ్డి జిల్లా పరిధిలోని కక్షిదారులు, ఫిర్యాదుదారులు, నిందితులు మరియు న్యాయవాదులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, 2026 నవంబర్ 21వ తేదీన నిర్వహించనున్న ప్రత్యేక లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ విజ్ఞప్తి చేస్తోంది.

అనారోగ్యంతో బాధపడుతున్న బీఆర్ఎస్ సీనియర్ మైనారిటీ నాయకుడు మసూద్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారులి



మహాన్ న్యూస్ సంగారెడ్డి ప్రతినిధి నవంబర్ :12 గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న బీఆర్ఎస్ పార్టీ సీనియర్ మైనారిటీ నాయకులు మసూద్‌ను సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారు ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా మసూద్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని ఎమ్మెల్యే ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు. మసూద్ సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి సాధారణ జీవితాన్ని కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట సీనియర్ నాయకులు ఎస్.కె. రషీద్, జీవీ శ్రీనివాస్, విఠల్, అజీమ్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

పేదల ఆత్మగౌరవాన్ని నిలబెట్టడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

: రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

- వచ్చే దీపావళి నాటికి హైదరాబాద్ క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు పూర్తి

- రాజేంద్రనగర్‌లో పారదర్శకంగా లక్కీ డ్రా ద్వారా ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపు

- గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికే 2,21,500 ఇందిరమ్మ ఇళ్లతో పేదల జీవితాల్లో దీపావళి వెలుగులు

- కార్యక్రమానికి సుమారు 30 వేల మంది ప్రజలు, లబ్ధిదారుల హాజరు







గురువారం మహేశ్వరం నియోజకవర్గంలోని జల్‌పల్లి, రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని మైలార్‌దేవ్‌పల్లిలో ఇందిరమ్మ టవర్ల నిర్మాణ పనులకు రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం రాజేంద్రనగర్ నియోజకవర్గంలో నిర్వహించిన ఇందిరమ్మ ఇళ్ల లక్కీ డ్రా, కేటాయింపుల కార్యక్రమంలో మంత్రులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సుమారు 30 వేల మంది ప్రజలు, లబ్ధిదారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పేదల సొంతింటి కలను సాకారం చేసి, వారి ఆత్మగౌరవాన్ని నిలబెట్టడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఎకరా రూ.250 కోట్ల నుంచి రూ.270 కోట్ల వరకు విలువ చేసే అత్యంత ఖరీదైన భూముల్లో సైతం పేదల కోసం ఇందిరమ్మ టవర్లను నిర్మిస్తున్నామని తెలిపారు. పేదలను నగరానికి దూరంగా పంపకుండా, వారు నివసిస్తున్న ప్రాంతాలకు సమీపంలోనే అన్ని మౌలిక సదుపాయాలతో ఇళ్లు నిర్మించి అందించాలన్నది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వ సంకల్పమని పేర్కొన్నారు. ఇందులో భాగంగా హైదరాబాద్ క్యూర్ (జఖ=జు) పరిధిలోని 23 నియోజకవర్గాల్లో పైలట్ ప్రాజెక్టుగా ఇందిరమ్మ టవర్ల నిర్మాణం చేపట్టామని, వచ్చే దీపావళి నాటికి నిర్మాణాలు పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేస్తామని వెల్లడించారు. ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో ఎలాంటి రాజకీయ, కుల, మత వివక్షకు తావులేకుండా పూర్తిగా పారదర్శకంగా అర్హులను ఎంపిక చేస్తున్నామని తెలిపారు. రాజేంద్రనగర్‌లో చిన్నారి చేతుల మీదుగా లక్కీ డ్రా నిర్వహించి లబ్ధిదారులను ఎంపిక చేయడం ప్రభుత్వ పారదర్శకతకు నిదర్శనమన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికే 2,21,500 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ద్వారా పేద కుటుంబాల్లో దీపావళి వెలుగులు నింపామని మంత్రి తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో మొదటి విడతలో ఇళ్లను కేటాయించామని, మొదటి విడతలో ఇళ్లు రాని వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. రాబోయే రెండు, మూడు, నాలుగు విడతల్లో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ ఇళ్లతో పాటు సన్నబియ్యం పంపిణీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ద్వాక్రా మహిళలకు రూ.73 వేల కోట్ల సున్నా వడ్డీ రుణాలు, 4.50 లక్షల మందికి కొత్త ఆసరా సమర్థవంతంగా అమలు చేస్తోందని వివరించారు. ఈ నెల 19వ తేదీ నుంచి ఆడబిడ్డలకు చిలకపచ్చ రంగు ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం పేదల సంక్షేమం, ఆత్మగౌరవానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందని తెలిపారు. పేద కుటుంబాలకు వారు నివసిస్తున్న ప్రాంతాలకు సమీపంలోనే అన్ని మౌలిక సదుపాయాలతో కూడిన గృహాలను నిర్మించి అందించాలన్నదే ప్రభుత్వ సంకల్పమన్నారు. గత ప్రభుత్వాల మాదిరిగా నగరానికి దూరంగా కాకుండా, విలువైన భూముల్లోనే పేదలకు ఇళ్లు నిర్మించి ఇవ్వడం ద్వారా వారి జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తున్నామని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ విడతలవారీగా ఇళ్లు అందిస్తామని, మొదటి విడతలో ఇల్లు రాని వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. కులమతాలు, రాజకీయాలకు అతీతంగా పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక చేపడుతూ, సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి కుటుంబానికి అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ సురభి వాణిదేవి, మహేశ్వరం శాసన సభ్యులు సబితా ఇంద్రారెడ్డి, రాజేందర్ నగర్ శాసన సభ్యులు ప్రకాష్ గౌడ్, హౌసింగ్ బోర్డు ఎండీ గౌతమ్, జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, కందుకూరు ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి, రాజేందర్ నగర్ ఆర్డీఓ శ్రీధర్, పిడి హౌసింగ్ చంప్లా నాయక్, తహశీల్దార్లు, మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, మాజీ మేయర్ పారిజాతం, పలువురు ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

నర్సాపూర్ జి మండల కేంద్రంలోని స్థానిక రైతు వేదికలో గురువారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు.



మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక తేదీ : 12-11-2026 నిర్మల్ జిల్లా ప్రతినిధి నల్లోల్ల లక్ష్మణ్. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి తిరుపతిరావు, తహసీల్దార్ శ్రీకాంత్, ఎంపీఓ తిరుపతిరెడ్డి, ఏపీవో జగన్నాథ్, ఏపీఎం గంగామణి,ఏఈవో సంఘవి, నీటిపారుదల శాఖ ఏఈ గంగాధర్, విద్యుత్ శాఖ ఏఈ శంకర్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈఈ శివ, పంచాయతీరాజ్ శాఖ ఏఈ క్రాంతి, ఫిషరీస్ డిపార్ట్మెంట్ అధికారి గయాసోద్దీన్ , ఐసీడీఎస్ సూపర్ వైజర్ లక్ష్మీ విశారద, హౌసింగ్ ఏఈ శైలజ, ఎంపీడీవో కార్యాలయ సూపరింటెండెంట్ అనంత విశ్వేశ్వర్ రావు, సర్పంచులు జాదవ్ అరుణ్ లాల్, నిమ్మల లలిత శ్రీధర్ రెడ్డి, మ్యాదరి సుధాకర్, చెన్న వసంత లస్మయ్య తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్రంలో 21 మంది ఐపీఎస్‌ల బదిలీ..



నవంబర్ 12. ఎం.నవీన్ మహాన్ న్యూస్ ప్రతినిధి.9966132767. రాష్ట్రంలో 21 మంది ఐపీఎస్‌లను బదిలీ చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్ సీపీగా మహేశ్ భగవత్ నియామకం అయ్యారు. ఫైర్, డిజాస్టర్ రెస్పాన్స్ డీజీగా సజ్జనర్ బదిలీ అయ్యారు. హైదరాబాద్ సీపీగా మహేశ్ భగవత్ ఫైర్, డిజాస్టర్ రెస్పాన్స్ డీజీగా సజ్జనర్ ఎస్పీఎఫ్ డీజీగా సజ్జనర్‌కు అదనపు బాధ్యతలు ఆర్టీసీ వైస్‌ఛైర్మన్, ఎండీగా అనిల్‌కుమార్ బిజ్రెళ్ల శాఖ డీజీగా స్వాతి లక్రా- ఉమెన్ సేఫ్టీ వింగ్ డీజీగా సౌమ్య మిశ్రా పౌరసరఫరాల కమిషనర్‌గా నాగిరెడ్డి ఏసీబీ డీజీగా చారు సిన్హా ట్రైనింగ్ అదనపు డీజీపీగా సంజయ్‌కుమార్ జైన్ గ్రేహౌండ్స్, అక్టోపస్ డీజీపీగా విక్రమ్‌సింగ్ మాన్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్, రోడ్, రైల్ సేఫ్టీ బ్యూరో డైరెక్టర్‌గా స్టీఫెన్ రవీంద్ర అదనపు డీజీపీ(లా అండ్ ఆర్డర్)గా అకున్ సబర్వాల్ ఏసీబీ డైరెక్టర్‌గా ఎస్.చంద్రశేఖర్‌రెడ్డి మల్టీజోన్-1 ఐజీపీగా కార్తికేయ రైల్వేస్ ఐజీపీగా కె.రమేశ్‌నాయుడు టీజీ-టీమార్స్‌లో జాయింట్ డైరెక్టర్(రోడ్ సేఫ్టీ)గా జోయల్ డేవిస్

అనిల్ క కోడ్కర్ గారి జన్మదినము సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు శుభాభివందనాలు తెలుపుతూ కర్నాటి మనోహర్

అనిల్ కాకోడ్కర్ గారి జన్మదినం సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు మరియు శుభాభివందనాలు తెలుపుతూ కర్నాటి మనోజ్ మైసనం జననము 11 నవంబర్ 1943 ఒక జాతీయ అనుభౌతిక శాస్త్రవేత్త మరియు మెకానికల్ ఇంజనీర్ ఆయన భారత అనుశక్తి కమిషన్ చైర్మన్ గా మరియు భారత ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా పనిచేసినడు 1996 నుండి 2000 వరకు ట్రోంబే లేదా టర్బే లోని బాబా అనుపాటి శోధన కేంద్రానికి డైరెక్టర్గా కూడా పనిచేసిన భారత దేశపు రెండవ అత్యున్నత పౌర పురస్కారం అయినా పద్మ విభీషణు ఆయనకు 26 జనవరి 2019 రోజున ప్రధానం చేసినారు భారత అనుశక్తి కమిషన్ చైర్పర్సన్ 2000 నుండి 2009 వరకు పదవిలో ఉన్నాడు వ్యక్తిగత వివరాలు 11 నవంబర్ 1943 ప్రస్తుత వయసు 82 సంవత్సరములు బరువాని సెంట్రల్ ప్రేవెన్సెస్ మరియు బెనారస్ బ్రిటిష్ ఇండియా భారతదేశం తల్లితండ్రులు పురుషోత్తం కాకూడకర్ తండ్రి విద్య రూపా ఎల్ కాలేజ్ వి జె ఐ టి యూనివర్సిటీ ఆఫ్ ముంబై యూనివర్సిటీ ఆఫ్ నాటింగ్ హోమ్ దీనికి ప్రసిద్ధి చెందింది ఆపరేషన్ శక్తి ఫోక్రాన్ భారత అను కార్యక్రమం అవార్డులు పద్మశ్రీ 1998 పద్మభూషణ్ 1999 పద్మ విభూషణ్ 2009 గోమంత్ విభూషణ్ 2010 మహారాష్ట్ర భూషణ్ 2011 జి ఫైల్స్ అవార్డు 2015 శాస్త్రీయ వృత్తి మెకానికల్ ఇంజనీరింగ్ న్యూక్లియర్ ఫిజిక్స్ మరియు న్యూక్లియర్ పవర్ మనీ ప్రదేశాలు భారత అనుశక్తి కమిషన్ అను శక్తి విభాగం బాబా అను శక్తి పరిశోధన కేంద్రం బి ఏ ఆర్ సి సార్వభౌమాధికారాన్ని నొక్కి చెప్పే భారతదేశ అనుపరీక్షలలో ప్రధాన పాత్ర పోషించడమే కాకుండా అను శక్తికి ఇంధనం గా దుర్యంపై భారతదేశం స్వయం సమృద్ధి సాధించాలని కక్కోడ్కర్ సమర్థిస్తున్నారు బాల్యం సంస్థానంలో ప్రస్తుత మధ్యప్రదేశ్ రాష్ట్రం గాందీయ స్వాతంత్ర సమరయోధులైన కమలా కాకోడ్కర్ మరియు పురుషోత్తం కకోడ్కర్ దంపతులకు జన్మించినాడు ఆయన పోస్ట్ మెట్రిక్యులేషన్ చదువుల కోసం బొంబాయికి వెళ్లే వరకు భవాని మరియు ఘర్మోండ్లలో తన ప్రాథమిక విద్యను అభ్యసించినాడు కక్కుడ్కర్ రూప రైల్ కళాశాల నుండి ఆ తర్వాత నైట్ 63లో బొంబాయి విశ్వవిద్యాలయం పరిధిలోని వి జె ఐ టి నుండి మెకానికల్ ఇంజనీర్లు పట్టా పొందినాడు ఆయన



1946లో బాబా అను పరిశోధన కేంద్రం బి ఏ ఆర్ సి లో చేరినాడు ఆయన 1969 లో నాటింగ్ హామ్ విశ్వవిద్యాలయం నుండి ప్రయోగాత్మక ప్రతిభల విశ్లేషణలో మాస్టర్ డిగ్రీ ని పొందినాడు ఈరోజు అనిల్ కకోడ్కర్ గారి జన్మదినము సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు మరియు శుభాభివందనాలు తెలుపుతూ కర్ణాటక మహేశ్వరం ప్రజాసేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోరి కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భారత ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బీసీఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమ శక్తి అవార్డుకునే కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరి వాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి అలుపెరుగనియోధుడు బిసి ఉద్యమ నాయకుడు మీ అందరికీ సుపరిచితుడు మీ అభిమాన నాయకుడు మీ కర్నాటిరి

ఎల్లుండి నుంచి సంక్రాంతి రైళ్లు టికెట్ బుకింగ్

నవంబర్ 12. ఎం.నవీన్ మహాన్ న్యూస్ ప్రతినిధి.9966132767. 1) ప్రయాణ తేదీకి 60 రోజుల ముందే రిజర్వేషన్ 2) టికెట్ బుకింగ్‌కు రైల్వే శాఖ అవకాశం 3) పండుగ రద్దీని దృష్టిలో పెట్టుకొని ప్రత్యేక ఏర్పాట్లు 4) ప్రత్యేక రైళ్ల ఏర్పాట్లపై దక్షిణ మధ్య రైల్వే దృష్టి 5) రద్దీకి అనుగుణంగా అదనపు రైళ్లు నడిపేందుకు యోచన 6) ప్రయాణికుల రద్దీకి తగ్గట్టుగా ప్రత్యేక రైళ్ల ప్రణాళిక 7) టికెట్ల కోసం చివరి నిమిషం వరకు వేచి ఉండొద్దని సూచన

మహాన్ న్యూస్

మదన్ మోహన్ మాల వియా గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్

మదన్ మోహన్ మాల వియా గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పి శివ సిద్ధాంతం ప్రకటిస్తూ జననము 25 డిసెంబర్ 1861 రోజున మరణము 12 నవంబర్ 1946 రోజున స్వాతంత్ర సమరంలో తన పాత్రకు ప్రసిద్ధి చెందిన ఒక భారతీయ పండితుడు విద్యాసంస్కర్త మరియు కార్యకర్త ఆయన భారత జాతీయ కాంగ్రెస్ అఖిలభారత హిందూ మహాసభ వ్యవస్థాపకుడు ఆయనను పండిత్ అని పిలిచేవారు ఇది ఒక గౌరవ వేడుతూ మాలవ్య భారత దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మక విశ్వవిద్యాలయంలో ఒకటైన బనారస్ హిందూ విశ్వవిద్యాలయం వ్యవస్థాపకుడిగా ప్రసిద్ధి చెందినాడు బనారస్ హిందూ విశ్వవిద్యాలయం 3వ వైస్ ఛాన్సలర్ పదవీకాలం 29 నవంబర్ 1919 నుండి 20 ఆగస్టు 1939 వరకు భారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడు పదవీకాలం 1909 నుండి 19 వరకు తర్వాత 1918 వరకు తర్వాత 1932 నుండి 1933 వరకు పదవిలో ఉన్నాడు వ్యక్తిగత వివరాలు పుట్టింది 25 డిసెంబర్ 1861 రోజున అలహాబాద్ వాయువ్య ప్రావెన్సీ బ్రిటిష్ ఇండియా నేటి ప్రయాగ్రాజ్ ఉత్తరప్రదేశ్ భారతదేశం మరణము 12 నవంబర్ 1946 వయస్సు 84 సంవత్సరంలో మరల స్థలము అలహాబాద్ యునైటెడ్ ప్రొవెన్సెస్ బ్రిటిష్ ఇండియా ప్రస్తుతం ప్రయాగ్రాజ్ ఉత్తరప్రదేశ్ రాష్ట్రం భారతదేశంలో పార్టీ కాంగ్రెస్ నేషన్ లిస్ట్ పార్టీ అఖిల భారతీయ హిందూ మహాసభ రాజకీయ అనుబంధాలు భారత జాతీయ కాంగ్రెస్ పూర్వం జీవిత భాగస్వామి కుమారి కుందన్ దేవి మాల సంతానం ఆరుగురు గోవింద్ మాలివ్యతో సహా విద్య కలకత్తా విశ్వవిద్యాలయం వృత్తి రాజకీయ వేత్త రాజకీయ నాయకుడు విద్యావేత్త పాత్రికేయుడు న్యాయవాది అవార్డులు భారతరత్న 2015 మరణానంతరం మాలవ్య భారతీయులలో ఆధునిక విద్యను ప్రోత్సహించడానికి కృషిచేసి 1915 బిహెచ్ యు చట్టం ప్రకారం 1916 లో వారణాసిలో వారణాసి హిందూ విశ్వవిద్యాలయాన్ని బి హెచ్ యు స్థాపించినాడు ఇది ఆసియాలోనే అతిపెద్ద నివాస విశ్వవిద్యాలయం మరియు ప్రపంచంలోనే అతిపెద్ద వాటిలో ఒకటి ఇందులో ప్రపంచవ్యాప్తంగా కలలు వణిజ్యం శాస్త్రాలు ఇంజనీరింగ్ భాషా శాస్త్రం ఆచారాలు వైద్యం వ్యవసాయం దర్శన కలలు న్యాయశాస్త్రం నిర్వహణ మరియు సాంకేతిక విభాగాలకు చెందిన, 40,000, వెయ్యిల మందికి పైగా విద్యార్థులు ఉన్నారు ఆయన 1919 నుండి 138 వరకు వనరసిందో విశ్వవిద్యాలయానికి వైస్ ఛార్జర్ గా పని చేసినాడు మాలవ్య భారత్ స్పోర్ట్స్ అండ్ గైడ్స్ వ్యవస్థాపకులలో ఒకరు అతను 1919లో అలహాబాద్ నుండి ప్రచురితమైన ది లీడర్ అనే అత్యంత ప్రభావంతమైన ఆంగ్ల వార్తాపత్రికకు స్థాపించినాడు అతను 1924 నుండి 1946 వరకు హిందుస్థాన్ టైమ్స్ చైర్మన్ గా కూడా పనిచేశాడు అతని ప్రయత్నాల ఫలితంగా 1936లో హిందుస్థాన్ దైనిక్ అనే పేరుతో దాని హిందీ సంచిక ప్రారంభించబడింది మాలవ్యకు 2014 డిసెంబర్ 24న ఆయన , 153 వ రోజున పుట్టినరోజుకు ఒకరోజు ముందు భారతదేశపు అత్యున్నత పౌర పురస్కారమైన భారతరత్నను మరణ అనంతరం ప్రదానం చేసినారు రాజకీయ జీవితం మాలవ్య 18 86లో కలకత్తాలో జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ సమావేశంలో ప్రసంగంతో తన రాజకీయ జీవితాన్ని ప్రారంభించాడు మాలవ్య తన కాలంలోని అత్యంత శక్తివంతమైన రాజకీయ నాయకులు ఒకరిగా ఎదిగినాడు నాలుగు సార్లు కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికయ్యాడు డిసెంబర్ 1886లో దాదాభాయ్ నోరూరించే అధ్యక్షా కలకత్తాలో జరిగిన రెండవ భారత జాతీయ కాంగ్రెస్ సమావేశానికి మాలవ్య హాజరయ్యారు అక్కడ ఆయన మండలలో ప్రాతినిధ్యం అనే అంశంపై మాట్లాడినాడు ఆయన ప్రసంగం దాదాభాయిని మాత్రమే కాకుండా అలహాబాద్ సమీపంలోని స్టేట్ పాలకుడైన రాజా రామ్ శీనును కూడా ఆకట్టుకుంది రాజారాం పాల్ సింగ్ హిందుస్థాన్ అనే హిందీ వార పత్రికకు స్థాపించినాడు కానీ దానిని దినపత్రికగా మార్చడానికి తగిన సంపాదకుడి కోసం ఇంకా వెతుకుతున్నాడు , 1887 జూలైలో మాలవ్య పాఠశాల నుండి రాజీనామా చేసి ఆ జాతీయవాద వార్త పత్రికకు సంపాదకుడిగా చేరినారు ఆయన అక్కడ రెండున్నర సంవత్సరాలు ఉన్నారు ఆ తర్వాత తన ఎల్.ఎల్.బి చదువుకోడానికి అలహాబాద్ వెళ్లారు అలహాబాద్ లో ఆయనకు ఇండియన్ ఒపీనియన్ అనే ఆంగ్ల దినపత్రికకు సహా సంపాదకత్వం వహించినాడు తన న్యాయ శాస్త్ర డిగ్రీని జిల్లా కోర్టులో న్యాయవాద వృత్తిని ప్రారంభించి డిసెంబర్ 1893 నాటికి అలహాబాద్ హైకోర్టుకు మారారు మాలవ్య వన్ నైన్ జీరో నైన్ లో భారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడు అయ్యాడు 1918లో మళ్లీ ఆ పదవిని చేపట్టినాడు అతను మితవాద నాయకుడు



మరియు, 1916 లో లక్నో ఒప్పందం ప్రకారం ముస్లింలకు ప్రత్యేక నియోజకవర్గం వ్యతిరేకించినాడు మహా మన బిరుదులు మహాత్మా గాంధీ అతనికి ప్రధానం చేశారు విద్యా సామాజిక సేవా కార్యక్రమాలకు సేవ చేయాలనే తన సంకల్పాన్ని నిర్వహించుకోవడానికి మాలవ్య 19 11 లో తన న్యాయవాద వృత్తిని త్యాదించినాడు ఈ ప్రతిజ్ఞ చేసినప్పటికీ ఒక సందర్భంలో చోరీ చోవ్రా కేసులో , 177 మంది స్వాతంత్ర సమరయోధులకు ఉరిశిక్ష విధించినప్పుడు ఆయన కోర్టు ముందు హాజరై 156 మంది స్వాతంత్ర సమరయోధులను నిర్దోషులుగా విడుదల చేయించాడు సమాజ మద్దతుతో జీవిస్తానన్న తన ప్రతిజ్ఞకు కట్టుబడి ఆయన తన జీవితాంతం సన్యాస సంప్రదాయాన్ని అనుసరించినాడు ఈరోజు మాలవ్య గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తూ సిద్ధాంతి రెడ్డి సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య పోరు పంపి సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భారత టీచర్స్ కి జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బిసిఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం మరియు 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు పొందిన కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరివాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి అలుపెరుగనియోధుడు బిసి ఉద్యమ నాయకుడు మీ అందరికీ సుపరిచితుడు మీ అభిమాన నాయకుడు మీ కర్నాటి

పాత రోజులు పాత జ్ఞాపకాలు 1996లో తెలుగుదేశం ప్రభుత్వ హాయంలో నా తమ్ముడు కూన యాదయ్య మహేశ్వరం సర్పంచ్ గా ఎన్నికైన సందర్భంగా అరుదైన ఫోటో లభ్యం



పాత రోజులు పాత జ్ఞాపకాలు పాత స్నేహితులు తెలుగుదేశం ప్రభుత్వంలో స్వర్గీయ ఎన్టీ రామారావు గారి ప్రభుత్వంలో రామరాజ్యం నడిచిన సమయంలో అప్పటి ప్రభుత్వాలు అప్పటి రాజకీయ నాయకులు అప్పటి ముఖ్యమంత్రి అప్పటి మంత్రులు వారంతా కూడా ప్రజాసేవలో నిమగ్నమై ప్రజలకు 24/7 సేవలు అందించి ప్రజల కోసం ప్రగతి కోసం ఈ నా దేహం అని పని చేసిన నా అన్న స్వర్గీయ ఎన్టీ రామారావు గారి స్వర్ణ యుగం రామరాజ్యం ఆ రామ రాజ్యంలో 1982లో మొట్టమొదటిసారి నాకు ఓటు హక్కు రావడం జరిగింది మరియు ఆ రోజులలో ఓటు హక్కు 21 ఇరవై ఒక్క సంవత్సరముల వయస్సు ఉండినది తరువాత 1985లో యువ ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ గారు యువతను ప్రోత్సహించడానికి యువతకు ఓటు హక్కు రావడానికి 21 ఏళ్ల వయసును తగ్గించి 18 సంవత్సరములకే ఓటు హక్కును కల్పించి యువతను ప్రోత్సహించిన స్వర్గీయ రాజీవ్ గాంధీ గారు అప్పటినుండి ప్రస్తుతం ఓటు హక్కు 18 సంవత్సరములకు ఓటు హక్కు పొందడం జరుగుతుంది తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం లోకి రావడానికి కేవలం 9 నెలలలోనే అన్నగారి ఆధ్వర్యంలో అత్యధిక మెజారిటీతో 202 ఎమ్మెల్యేల సీట్లను గెలవడం జరిగింది మరియు అప్పుడు మేనకా గాంధీ గారు సంజయ్ విచార్ మంచ్ అనే పార్టీతో అన్నగారితో పొత్తు పెట్టుకుని , 5 ఎమ్మెల్యే సీట్లు సునాయాసంగా గెలిచిన మేనకా గాంధీ గారు అన్నగారి గాలిలో అన్ని పార్టీలు ఆ గాలికి కొట్టుకుపోవడం జరిగింది అన్నగారి ఉపన్యాసాలకు అన్నగారి హావభావాలకు కనిపించే దేవుడు ఎవరయ్యా అంటే ఎన్టీ రామారావు స్వర్గీయ నందమూరి తారక రామారావు అని చాలామందికి తెలుసు మరి నేను కూడా అన్నగారిని ఒక దేవుడు లెక్క పూజించేవాడిని ప్రస్తుతం కూడా అన్నగారిని ఒక రాముని వలె ఒక భీముని వలె ఒక కృష్ణుని వలె ఇలా రకరకాల వేషాధారణలతో అన్నగారు కనిపించే దేవుడు అలాంటి అన్న గారు తెలుగుదేశం పార్టీని 1982లో స్థాపించి కేవలం 9 నెలలలోనే అధికారంలోకి రావడం జరిగింది అధికారంలోకి వచ్చిన వెనువెంటనే మొట్టమొదటి సంతకం పటేల్ పట్వారి వ్యవస్థను రద్దు చేయడం జరిగింది. రెండవ సంతకం రెండు రూపాయలకు కిలో బియ్యం మూడవ సంతకం కూడు గూడు గుడ్డ అని మూడవ సంతకం అప్పుడు మా పద్మశాలీలకు మా నేత కార్మికులకు మా చేనేత కార్మికులకు అన్నగారు చేయూతనిచ్చి జనతా వస్త్రాలను ప్రవేశపెట్టడం జరిగింది మరి అన్నగారు ఆ జనతా వస్త్రాలు ప్రవేశపెట్టడం వలన సుమారు 45 సంవత్సరముల క్రితం అప్పటి పరిస్థితులు చాలా దీనస్థితిలో ఉన్నాయి కుటుంబం గడవడానికి చాలా కష్టం ఉన్న సమయంలో నా జాతికి నా నేతకు నా చేనేతకు చేయూతనిచ్చిన స్వర్గీయ నందమూరి తారక రామారావు గారికి పాదాభివందనాలు తెలుపుతూ అన్నగారిని మరొకసారి జ్ఞాపకం చేసుకుంటా ఉన్నాను మరి అన్నగారి ఒక హాయంలో అన్న గారి మంత్రివర్గంలో యువతను ప్రోత్సహించి ఒక బీసీ బిడ్డ దేవేందర్ గౌడ్ గారిని మరియు ఒక ఎస్సీ బిడ్డ మోత్కుపల్లి నరసింహులు గారిని మరియు యువ నాయకులు స్వర్గీయ పట్లోళ్ల ఇంద్రా రెడ్డి గారికి మొట్టమొదటి క్యాబినెట్లు విద్యాశాఖ మంత్రి ఇవ్వడం సంతోషకరం ఇలా రకరకాల యువతను ప్రోత్సహించి అన్నగారు పార్టీ టికెట్లు ఇచ్చి గెలిపించుకున్న ఘనత అన్నగారికి దక్కుతుంది వారిని క్యాబినెట్లో వివిధ శాఖలను కేటాయించి అన్నగారి రామరాజ్యం పాలన కొనసాగిందని చెప్పడానికి మీ కర్నాటి ముందు వరుసలో ఉంటాడు సువర్ణ పరిపాలన సాగించిన అన్నగారు రామరాజ్యం స్థాపించిన అన్నగారు మరి అలాంటి రాజ్యం మళ్లీ రావాలని అలాంటి అన్నగారు మళ్లీ పుట్టాలని కోరుకుంటూ అన్న గారిని అభిమానించే తమ్ముడుగా కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భారత ఫీచర్ సిటీ జేఏసీ గౌర అధ్యక్షుడు, మరి ఈ ఫోటోలో కనిపిస్తున్న వ్యక్తులు వారి పేర్లు ఇక్కడ వివరిస్తా ఉన్నాను, కర్నాటి మనోహర్, కూన యాదయ్య అప్పటి సర్పంచ్, అల్లే శంకర్ టిడిపి సీనియర్ నాయకులు, స్వర్గీయ నిమ్మగూడెం శ్రీనివాస్ గౌడ్, రేవల్ల జంగయ్య, స్వర్గీయ గోల్కొండ మైసయ్య, గోల్కొండ సర్వయ్య, దోమ శ్రీనివాస్ రెడ్డి, మిద్దింటి బాలరాజు, గద గూటి వెంకటేశం, అందరూ అప్పటి ఒరిజినల్ తెలుగుదేశం కార్యకర్తలు తెలుగుదేశం అంటేనే ప్రాణాలు ఇచ్చిన కార్యకర్తల మేము ఇప్పటికి తెలుగుదేశం అంటే ఎన్టీ రామారావు అంటే మరియు సిబిఎన్ స్కూల్లో చదివిన నేను కర్నాటి మనోహర్ ను తెలుగుదేశం పార్టీ అభిమానిని ఎన్టీ రామారావు గారి అభిమానిని చంద్రబాబు నాయుడు గారి అభిమానిని మరియు బీసీ బిడ్డ మాజీ హోంశాఖ మాత్యులు మాజీ రెవెన్యూ శాఖ మాత్యులు మాజీ సహకార శాఖ శాఖామాత్యులు మా ప్రాంత వాసులు దేవేందర్ గౌడ్ గారి అభిమానిగా కర్నాటి మనోహర్ గా మీ అందరికీ సుపరిచితునిగా సదా మీ సేవలో మీ కర్నాటి

పాండురంగ మహాదేవ్ బాపట్ గారి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు ఘన నివాళులర్పిస్తూ కర్నాటి మనోహర్

పాండురంగ మహాదేవ్ బాపట్ గారి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు మరియు ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం జననము 12 నవంబర్ 18 80 రోజున జన్మించిన మరణము 28 నవంబర్ 1967 రోజున సేనాపతి బాపట్ గా ప్రసిద్ధి చెందిన ఈయన భారత స్వాతంత్ర ఉద్యమంలో ఒక ప్రముఖ వ్యక్తి ముల్కీ సత్యాగ్రహం సమయంలో ఆయన చూపిన నాయకత్వానికి గాను ఆయనకు సేనాపతి అంటే సేనాపతి కమాండర్ అనే బిరుదు లభించింది 1977లో భారత ప్రభుత్వం ఆయనను స్మరించుకుంటూ ఒక తపాలా బిళ్ళను విడుదల చేసింది ఆయన సంయుక్త మహారాష్ట్ర ఉద్యమం గోవా విమోచన ఉద్యమం హైదరాబాద్ విమోచన ఉద్యమం మరియు మహారాష్ట్ర మైసూరు సరిహద్దు ఆందోళన వంటి వివిధ ఉద్యమాలు మరియు ఆందోళనలో పాల్గొన్నారు పుట్టింది 12 నవంబర్, 1880 రోజున పార్నర్ బ్రిటిష్ ఇండియా మరణము 28 నవంబర్ 1967 వయస్సు 87 సంవత్సరం మరణ స్థలం బొంబాయి మహారాష్ట్ర భారతదేశం ఇతర పేరు సేనాపతి విద్య దక్కన్ కళాశాల పూణే విశ్వవిద్యాలయం మృత్తులు స్వాతంత్ర సమరయోధులు రాజకీయవేత్త సామాజిక కార్యకర్త దీనికి ప్రసిద్ధి చెందింది గాంధీ తత్వశాస్త్రం ఉద్యమం భారత్ స్వాతంత్ర ఉద్యమం సంయుక్త మహారాష్ట్ర ఉద్యమం జారీ చేసిన దేశం భారతదేశం జారీ చేసిన తేదీ 28 నెంబర్ 1977 రోజున జీవిత ప్రారంభం మరియు విద్య సేనాపతి బాపట్ 12 నవంబర్ , 1880 రోజున పార్నిర్ లో ఒక మరాఠీ చిత్ పవన్ బ్రాహ్మణ కుటుంబంలో జన్మించినాడు అతని కుటుంబం వాస్తవానికి రత్నగిరికి చెందినది అతను దక్కన్ కళాశాలలో విద్యను అభ్యసించి ఆ తర్వాత ఇంజనీరింగ్ చదవడానికి ప్రభుత్వ స్కాలర్షిప్ పై బ్రిటన్ కు వెళ్ళినాడు గీత తత్వానికి మారినాడు బాలగంగాధర్ తిలక్ మరణ అనంతరం 1920 చివరిలో గాంధీ స్వరాజ్య దృష్టితో అతను తిరిగి ఏకీభవించినాడు అయినప్పటికీ అతను తిల దృష్టికి తీవ్ర మద్దతుదారుడు అతని తీవ్రవాద స్వభావం మరియు హింసను ఉపయోగించడానికి సుముఖతను బట్టి చూస్తే ఇది ఒక ఘననీయమైన మార్పు కానీ అతను గాంధీజీ అహింసా ప్రతిజ్ఞ చేసినప్పటికీ అవసరమని భావించినప్పుడు బలాన్ని ఉపయోగించడానికి సిద్ధంగా ఉన్నాడు 1921 నుండి టాటా కంపెనీ మునిసిద్యాం నిర్మాణానికి వ్యతిరేకంగా బాపట్ మూడు సంవత్సరాల పాటు రైతుల సత్యాగ్రహానికి నాయకత్వం వహించినాడు ఒక నీటి పారుదల ప్రాజెక్టు వలన కలిగే బలవంతపు స్థానభ్రవంతిని వ్యతిరేకంగా నమోదైన మొట్టమొదటి వ్యవస్థీకరణ పోరాటం గా ఘనశంక దీనిని పరిగణిస్తాడు కంపెనీ మొదట్లో అనుమతి తీసుకోకుండా భూమిలో పరీక్ష కందకాలు తవ్వగా ఎక్కువగా కౌ లు దారులుగా ఉన్న రైతులు తమ భూములను కోల్పోతామనే భయంతో అభ్యంతరం తెలిపినారు చివరికి డ్యాం నిర్మించబడింది అందువల్ల నిరసన చివరికి విఫలమైంది డ్యాం నిర్మాణం వల్ల మునిగిపోయిన భూములకు నష్టపరిహారం చివరికి ఏర్పాటు చేయబడింది కానీ అది కౌలుదారులకు కాకుండా భూస్వాములకు ఇవ్వబడింది సత్యాగ్రహాలు అహింసాత్మక గా ఉండాలని ఉద్దేశించినప్పటికీ నిర్మాణ ప్రాజెక్టును ధ్వంసం చేసినందుకు బాపతులు జైలులో పెట్టినారు ఈ నేరానికి పట్టుబడకుండా ఉండేందుకు ఆయన స్వయంగా లొంగిపోయాడు సుభాష్ చంద్రబోస్ నిర్వహించిన బహిరంగ సభలో మాట్లాడినందుకు ఆయనకు మూడోసారి జైలు శిక్ష విధించినాడు. ఈరోజు పాండురంగ మహదేవ్ బాపట్ గారి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు మరియు ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజాసేవకుడు బిసి ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహిషా నియోజకవర్గం భారత ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌర అధ్యక్షుడు మరియు బీసీఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం మరియు 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు పొందిన కర్నాటి మనోడు మహేశ్వరం మీ అందరివాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి అలుపెరుగని యోధుడు బిసి ఉద్యమ నాయకుడు మీ అందరికీ సుపరిచితుడు మీ అభిమాన నాయకుడు మీ కర్నాటి



మహిళా సాధికారతకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

-- ఎమ్మెల్యే యశస్విని రెడ్డి..



నవంబర్ 12. ఎం.నవీన్ మహన్ న్యూస్ ప్రతినిధి.9966132767. విష్ణుపురం గ్రామంలో మహిళా సమైక్య భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి.. పాలకుర్తి మండలంలోని విష్ణుపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన మహిళా సమైక్య భవనాన్ని స్థానిక సర్పంచ్ అనూష రవి తో కలిసి పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహిళా సమైక్య భవనాన్ని ప్రారంభించి మహిళా సంఘాల సభ్యులకు అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించి ఆర్థికంగా, సామాజికంగా స్వావలంబన సాధించాలన్నదే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. మహిళా సంఘాలు గ్రామీణ ప్రాంతాల్లో మహిళల ఐక్యతకు, ఆర్థిక అభివృద్ధికి కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. మహిళా సంఘాల ద్వారా పొదుపు అలవాట్లు పెంపొందించుకోవడంతో పాటు, బ్యాంకు రుణాలు, స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థికంగా ఎదగాలని సూచించారు. మహిళా సమైక్య భవనాలు కేవలం సమావేశాలకే పరిమితం కాకుండా మహిళల అభివృద్ధికి, వారి సమస్యల చర్చకు, నూతన ఆలోచనలకు వేదికలుగా నిలవాలని ఆకాంక్షించారు. మహిళల సంక్షేమం, సాధికారత కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రతి మహిళ సద్వినియోగం చేసుకోవాలని, గ్రామీణ మహిళల అభ్యున్నతికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు తన వంతు కృషి నిరంతరం కొనసాగిస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

EDITED, PRINTED PUBLISHED AND OWNED BY EDA. SUJATHA, PRINTED AT, H. No. 4-24,Kollapadakal, Maheswaram mandal. Rangareddy district. Telangana. 509325.
PUBLISHED AT H. No. 4-24,Kollapadakal, Maheswaram mandal. Rangareddy district. Telangana. 509325. EDITOR : EDA. SUJATHA RNI NO : APTEL/2022/82921, CELL NO: 76740 77551

మహాన్ న్యూస్

మాడపాటి హనుమంతరావు గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్

మాడపాటి హనుమంతరావు గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం జననము 22 జనవరి 1885 రోజున జన్మించినాడు తారన నామ సంవత్సర మాక శుద్ధ షష్టి రోజున కృష్ణాజిల్లా నందిగామ తాలూకా పొక్కునూరులో వెంకటప్పయ్య వెంకటసుబ్బమ్మ దంపతులకు జన్మించినాడు వీరు ఆరు వేల నియోగి బ్రాహ్మణులు ఆయన తండ్రి గ్రామ అధికారిగా పనిచేసేవాడు 1904లో మాడపాటి వారికి తమ చిన్న మేనమామ గారి కుమార్తె అన్నపూర్ణమ్మ గారితో వివాహం అయింది మీరు ఇరువురికి లక్ష్మీబాయి అనే కుమార్తె జన్మించింది దురదృష్టవశాత్తు అన్నపూర్ణమ్మ అకారము చెందినారు తదనంతరం 1918 లో గొల్లపూడి హనుమంతరావు కుమార్తె మాణిక్యమ్మను వివాహం చేసుకున్నాడు మాడపాటి వారికి సుకుమార్ జన్మించినాడు 1964లో సుకుమార్ కు సుచేతనతో వివాహం అయ్యింది సుచేత వరంగల్ వాస్తవ్యులు ఎర్ర జగన్మోహన్రావు పద్మావతి లా పెద్ద కుమార్తె దురదృష్టవశాత్తు సుకుమార్ అకాల మరణం చెందినాడు శ్రీమతి సుచేత మాత్రం మాడపాటి హనుమంతరావు బాలికల ఉన్నత పాఠశాలకు తమ సేవలను అర్పితం చేశారు 1951 లో ఆయన హైదరాబాద్ నగర మేయర్గా ఎన్నికయ్యాడు 1958లో శాసనమండలి తొలి అధ్యక్షునిగా బాధ్యతలు నిర్వహించినాడు ప్రజాసేవ ఆంధ్ర ఉద్యమం తెలంగాణ ప్రాంతంలో నిజాం పాలనకు వ్యతిరేకంగా ప్రజలను మేల్కొని సంఘటితం చేసి ఆంధ్ర మహాసభ ను నేలకొల్పినాడు రాజకీయ రంగంలో మాడపాటి వారిది మితవాద ధోరణి ఆయన తొలి ప్రజా సేవకులతో పాటు ఆయన గురించి కూడా తెలియజేస్తూ వినతి పత్రాలు సమర్పించడం వాదించడం నచ్చ చెప్పడం వంటివి వారి రాజకీయ పరికరాలు అని వారి ప్రజానాయకత్వంలో ఆందోళనలు ఉద్యమాలు వ్యతిరేకించడం వంటివి లేవని తర్వాత తరం నేతలు పేర్కొన్నారు అయితే కొందరు చరిత్రకారులు వారి పాత్ర గురించి తెలియజేస్తూ తర్వాత వారు అతివాదులై తీవ్ర కృషి చేయడానికి వీరి మితవాద నాయకత్వపు నాది అని 1920లో మీరు చేసిన కృషిని తర్వాత వారు మితవాదం అన్నా అప్పటికి అదే అతివాదమని వివరించినారు మాడపాడు భిన్న రాజకీయ దృకృతాలు వేరు వేరు సిద్ధాంతా ప్రతిపాదికలు ఉన్నవారు కూడా గౌరవించేవారు తెలంగాణలో చైతన్యానికి ఆయన చేసిన తొలి ప్రయత్నాలే కారణం కావడమే వారి పట్ల ఆ గౌరవానికి కారణం ఆయన ఆంధ్ర మహాసభకు పెద్ద దిక్కు వలె వ్యవహరించేవాడు నిజాం ప్రభుత్వం విధానాల కారణంగా తెలంగాణలో తెలుగు భాష దిబ్బతింటున్నప్పుడు ఆయన తెలుగు భాష తెలుగు సంస్కృతి వికాసానికి ఎనలేని కృషి చేసినారు ఈ నేపథ్యంలో ఆయన కృషిని గురించి ప్రస్తావిస్తూ రావి నారాయణరెడ్డి తెలంగాణలో తెలుగు భాషకు ఒక గౌరవస్థానాన్ని కలిగించి తెలుగు వారికి తెలుగు భాషను నేర్పిన ఘనత కూడా వారిదే నా తోటి యువకులు ఎందరో ఆయన వల్ల ప్రభావితులై ఆంధ్ర వాజ్ఞ్మయంతో పరిచయం ఏర్పరచుకున్నారు నాలాగే ఇంకెందరు ప్రభావితులను చేసిన పంతులు గారికి ఆంధ్ర పీఠాలు అన్న బిరుదు ఆయన పట్ల సార్థకతను సంతరించుకుంది అన్నాడు ఆంధ్ర ఉద్యమాన్ని ఆరంభ దశ నుంచి ఓ మహో ఉద్యమం గా మలిచే వరకు సాగిన ఆయన జీవన పతంలో పలువురు తర్వాత తరం మహానాయకుల్లో రాజకీయ నేతృత్వాన్ని ఆయన మొదట ప్రోత్సహించారు ఆంధ్రజ్యోతివంలో పనిచేయగలిగిన వారిని స్వయంగా గుర్తించి వారికి తగిన బాధ్యతలు అప్పగించినారు వారి చేతిలో తర్వాత తరం తెలంగాణ పోరాట నాయకత్వం రూపు దిద్దుకున్నది అన్న అతిశయోక్తి కాదు రాజకీయ రంగం లో ప్రత్యక్ష కార్యాచరణ క్రియాశీల రాజకీయం వంటివి మాడపాటి హనుమంతరావు ప్రముఖంగా చేపట్టలేదు దీనికి ముఖ్య కారణం ఆయన ప్రజాజీవనంలో ప్రవేశించిన 20వ శతాబ్ది తొలి రెండు దశాబ్దాల నాటి హైదరాబాద్ రాజ్య స్థితిగతులే కారణం అప్పటి పరిస్థితులు హిందువులు నిర్వహించుకునే ప్రతి సభా సమావేశానికి ముందస్తు అనుమతి తప్పనిసరి ఆ నవతుల్లో కూడా రాజకీయాలు చర్చించకూడదన్నా షరతులు ప్రముఖంగా ఉండేది అప్పటికి రాజకీయ కార్యకలాపాలపై ఉన్న నిషేధాన్ని ఎదిరించి నిలిచినవారు లేకపోలేదు కానీ వారంతా అది కొద్ది సమయంలోనే రాజ్య బహిష్కరణ వంటి నిషేధాలకు గురి అయ్యారు అప్పటి స్థితిగతుల గురించి ఒక్కమాటలో చెప్పాల్సి వస్తే ఆనాటి హైదరాబాద్ రాజ్యంలో రాజకీయాలకు తావుండేది కాదు వేరే పద్యంలో మాడపాటి హనుమంతరావు అప్పటికి స్థితికి అనుగుణంగా కనపడా సేవా కార్యక్రమాలు మలుచుకున్నాడు అప్పుడే ఆయన వివాహం ఇలా ఉండేది ఆంధ్ర జవానీ బలోపేతం చేయాలంటే గ్రంథాలయాల స్థాపన జరగాలి మాతృభాష పట్ల అభిమానం పెరిగాలి ఆంధ్ర ఉద్యమ స్ఫూర్తి పల్లె చీమల ద్వారా వ్యాపించాలి గ్రామీణ జనావళికి సర్కారీ నౌకండ్రా వల్ల ఏర్పడే పీడను తొలగించాలి ఉద్యమంలో రాజకీయ క్రీనీడలు చోటు చేసుకోకుండా చూడాలి ప్రభుత్వానికి అధికార వర్గానికి ఆత్మస్థయము కార్యకర్తలపై అనుమానాలు ప్రభలకుండా జాగ్రత్త పడాలి ఈ ప్రణాళిక మొత్తం ఆనాటి పరిస్థితుల మూలంగా ఏర్పడింది నిజానికి ఈ రాజకీయ కార్యకర్తలకు తాగులేని సంస్కృతిక ఉద్యమమే తదుపరి కాలంలో తెలంగాణలో వెల్లువెత్తుల అన్ని రకాల ఉద్యమాలకు ముఖ్య భూవికగా నిలిచింది ఆంధ్ర ఉద్యమ ప్రభావంతో చదువుకున్న వారి తర్వాత నాయకులై ముందుండి నడిపినారు మాడపాటి హనుమంతరావు తన ప్రజా జీవితంలో ఒకే ఒకసారి క్రియాశీల రాజకీయాల పాల్గొనే శాసనసభకు 1952లో పోటీ చేశారు కాకుంటే ఆయన ఆ ఎన్నికల్లో ఓటమిపాలయ్యారు హైదరాబాద్ నగరానికి తొలి మేయర్గా పనిచేసిన ఘనత ఆయనకు దక్కింది అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలిలోనూ ఆయనకు స్థానం దక్కింది ఆ శాసనం ఉండాలి కి తొలి అధ్యక్షులుగాను ఆయన వ్యవహరించినాడు విమర్శలు 1920లో ఈ వ్యూహం సత్ ఫలితాలు ఇచ్చిన తర్వాత దశాబ్దాలు గడుస్తున్నా స్థితిగతులు మారుతున్న మాడపాటి అదే మార్గంలో కొనసాగుతూ ఉండడంతో ఆయన వైఖరి తర్వాత తరం నాయకుల విమర్శలకు లోన్ అయింది ఒకసారి రెడ్డి హాస్టల్ విద్యార్థులు సత్యాగ్రహం చేయగా పోలీసులు వారిని చిత్రహింసలు పాలు చేశారు ఈ సందర్భంలో స్టేట్ కాంగ్రెస్ ప్రక్షాళ సత్యాగ్రహం చేయమని మాడపాటి హనుమంతరావుతో సహా గురువు రామకృష్ణారావు నరసింహారావు కొండా వెంకట రంగారెడ్డి వంటి మితవాద నాయకులను ఆరుట్ల రామచంద్రారెడ్డి ఆహ్వానించగా సత్యాగ్రహాలు చేసి జైల్లో చేయగలిగిన పని ఏదైనా ఉంటే చెప్పమని బదులు ఇచ్చినట్టు ఆరుట్ల వ్రాసినాడు వ్యక్తిత్వం మనబడి హనుమంతరావు దూరదర్శన్ రాహిత్యం క్రమశిక్షణ నిర్వహణలో దక్షత వంటివి కలిగిన వ్యక్తి అందర్నీ కలుపుకొని పోయే లక్షణం ఉద్యోగం లేని స్వభావం వల్ల ఆయన అజాతశత్రువుగా నిలిచినాడు దేశ సేవ చేసే ఉత్సాహంతో ఉద్దేశం ఉండకూడదు అన్నది ఆయన అభిప్రాయం వృత్తిరీత్యా తనను సంప్రదించవచ్చే క్లైంట్లు



రాజకీయ రీత్యా సహజరులు మొదలుకొని అందరితోనూ ఆత్మీయంగా వ్యవహరించేవాడు ఈ లక్షణాలకు తోడు నాటి హైదరాబాదు రాష్ట్రపు స్థితిగతులలో అజ్ఞానాంధకారాన్ని చైతన్యంతో తొలగించే తొలి ప్రయత్నం చేసిన వారు కావడంతో తన జీవితకాలంలో అపరిమితమైన గౌరవాన్ని పొందినాడు రాజకీయాల్లో ఆయన మీతో అది అయినా ఆయన రాజకీయ దర్శనాలను వ్యతిరేకించే కమ్యూనిస్టు కూడా వారిని ఎంతగానో గౌరవించేవారు అంటే వారి వ్యక్తిత్వం వెల్లడవుతుంది ప్రాచుర్యం తెలంగాణలో చైతన్యాన్ని తెచ్చిన తొలి తెలుగు నాయకునిగా మాడపాటి హనుమంతరావు గొప్ప ప్రాచుర్యం గౌరవం పొందినాడు హైదరాబాద్ నగరంలో ఆంధ్ర కోటీల పేరిట నిర్మించుకున్న ఆయన ఇంటికి ఆంధ్ర ఉద్యమ కాలంలో నాయకులు విద్యార్థులు తరచుగా వస్తుండేవారు తెలంగాణ జిల్లాల నుంచి హైదరాబాద్ పనిమీద వచ్చినప్పుడల్లా విద్యార్థులు విద్యావంతులు తప్పనిసరిగా గోల్కొండ ప్రతాపరెడ్డి ఇల్లు పెట్టుకున్న పేరులో సురవరం ప్రతాపరెడ్డి ఆంధ్ర కుటీరంలో మాడపాటి వారిని ఒక ఆచారంగా దర్శించుకునేవారు ఆ విషయం తెలంగాణ సాయుధ పోరాటం ముందు స్థితిగతులను ప్రతిబింబించేలా రాసిన చారిత్రక నవల చిల్లర దేవులలో ప్రస్తావించబడింది ఆ నవలలు రచయిత దాశరథి రంగాచార్యులు ఆంధ్ర విచార మహా మాడపాటి హనుమంతరావును పాత్రగా మనిషి వారితో కథానాయకుడిగా నైజాంలోని తెలుగు దుస్థితి వివరింప చేస్తారు పురస్కారాలు ఆయన తెలంగాణ రాజకీయ రంగంలో వహించిన బాధ్యతలను పురస్కరించుకొని ఆంధ్ర పితామహుడు అన్న బిరుదుతో వ్యవహరిస్తూ ఉంటారు ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆయనను గౌరవ్ డాక్టర్ తో భారత ప్రభుత్వం పద్మభూషణ్ వేదతో గౌరవించింది మరణము 11 నవంబర్ 1970 రోజున తన 85 కన్నుమూసినాడు ఈరోజు మాడపాటి హనుమంతరావు గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తూ సిద్ధాంతం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోరి కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భారత ఫ్యూచర్స్ ఇది జేఏసీ గౌర అధ్యక్షుడు మరియు బీసీఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో కేంద్రం మంత్రివర్యులు డాక్టర్ గారు శ్రమశక్తి అవార్డు పోయిన కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరివాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి అలుపెరుగని యువకుడు వేసి ఉద్యమ నాయకుడు మీ అందరికీ సుపరిచితుడు మీ అభిమాన నాయకుడు మీ కర్నాటి

ఫోన్ కాల్ లిఫ్ట్ చేస్తే రూ.2.5 లక్షలు మాయం..!!



నవంబర్ 12. ఎం.నవీన్ మహన్ న్యూస్ ప్రతినిధి.9966132767. పంజాగుట్టలో హైటెక్ సైబర్ మోసం ఎల్లారెడ్డిగూడలో తన ఫోన్‌లో ఓ ప్రకటన చూస్తుండగా, గుర్తుతెలియని నంబర్ నుంచి వచ్చిన ఫోన్ కాల్‌ను లిఫ్ట్ చేసిన ఎక్స్ సర్వీస్‌మెన్ రాజవర్ధన్ ఫోన్ కాల్ లిఫ్ట్ చేసి మాట్లాడి కట్ చేశాక, ఫోన్‌లో ఏదో ఫ్రాఖ ఫైల్ డౌన్‌లోడ్ అయి, బ్యాంకు ఖాతా నుంచి రూ.2.5 లక్షలు బదిలీ అయినట్టు గుర్తించిన బాధితుడు బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు

కొరియోగ్రాఫర్ శేఖర్ మాస్టర్ కారు యాక్సిడెంట్



నవంబర్ 12. ఎం.నవీన్ మహన్ న్యూస్ ప్రతినిధి.9966132767. చిరంజీవి కాకా మూవీ షూటింగ్ ముగించుకుని హైదరాబాద్‌కు తిరిగి వెళ్తుండగా ప్రమాదం ముచ్చింతల్ వద్ద శేఖర్ మాస్టర్ కారును ఢీకొట్టిన పండ్ల లోడ్‌తో వెళ్తున్న వ్యాన్ ప్రమాదం నుంచి సురక్షితంగా బయటపడ్డ శేఖర్ మాస్టర్, సిబ్బంది

స్టేషన్ ఘనపూర్ జాతీయ రహదారిపై భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది.



నవంబర్ 12. ఎం.నవీన్ మహన్ న్యూస్ ప్రతినిధి.9966132767. డీజిల్ లీకేజీ కారణంగా ఓ డస్టర్ కారులో ఒక్కసారిగా మంటలు చెలరేగి క్షణాల్లోనే పూర్తిగా దగ్ధమైంది..??లి అయితే డ్రైవర్ అప్రమత్తతతో కారులో ప్రయాణిస్తున్న ఇద్దరు వ్యక్తులు తృటిలో ప్రాణాపాయం నుంచి బయటపడ్డారు. వివరాల్లోకి వెళ్తే.. ఇద్దరు వ్యక్తులు డస్టర్ కారులో హనుమకొండ నుంచి మల్లన్నగండికి వెళ్తున్నారు. ఈ క్రమంలో స్టేషన్ ఘనపూర్ జాతీయ రహదారిపైకి చేరుకోగానే కారు ఇంజిన్ నుంచి ఒక్కసారిగా పొగలు వెలువడ్డాయి. దీనిని గమనించిన డ్రైవర్ వెంటనే అప్రమత్తమై కారును రహదారి పక్కన నిలిపివేశాడు. అనంతరం కారులో ఉన్న ఇద్దరూ వెంటనే కిందకు దిగారు. కొద్దిసేపటికే డీజిల్ లీకేజీ కారణంగా కారులో మంటలు చెలరేగి చూస్తుండగానే వాహనం మొత్తం వ్యాపించాయి. దీంతో కారు పూర్తిగా అగ్నికి ఆహుతైంది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. డ్రైవర్ సమయస్ఫూర్తితో వ్యవహరించడంతో ఇద్దరు వ్యక్తులు సురక్షితంగా బయటపడ్డారు. దీంతో పెను ప్రమాదం తప్పింది. కళ్ల ముందే కారు మంటల్లో కాలిపోవడంతో స్థానికులు, వాహనదారులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ఈ ఘటనతో స్టేషన్ ఘనపూర్ జాతీయ రహదారిపై కొద్దిసేపు కలకలం నెలకొంది.

అయ్యప్ప స్వామి దేవస్థాన అభివృద్ధికి రూ.7,00,116 విరాళం.. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మాద్రి పృథ్వీరాజ్ గారి దాతృత్వం.

నవంబర్ 12. ఎం.నవీన్ మహన్ న్యూస్ ప్రతినిధి.9966132767. విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం సందర్భంగా దేవస్థానాన్ని సందర్శించి భారీ విరాళం అందజేత -- పృథ్వీరాజ్ గారిని సన్మానించిన ఆలయ కమిటీ సభ్యులు.. బీరంగూడ: ఆధ్యాత్మిక కార్యక్రమాలకు, దేవాలయాల అభివృద్ధికి తనవంతు సహకారం అందించడంలో ఎల్లప్పుడూ ముందుండే బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, వీణ= ఫౌండేషన్ కో-ఫౌండర్ మాద్రి పృథ్వీరాజ్ గారు మరోసారి తన సేవాభావాన్ని చాటుకున్నారు. పటాన్‌చెరు నియోజకవర్గం, అమీన్‌పూర్ పరిధిలోని బీరంగూడలో నిర్మాణంలో ఉన్న శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి దేవస్థాన అభివృద్ధికి(ద్వార పాలకుల మండపం నిర్మాణం కోసం) రూ.7,00,116 (ఏడు లక్షల నూట పదహారు రూపాయలు) విరాళాన్ని అందజేశారు. ఈ నెల 22న నిర్వహించనున్న శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి వారి విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవాన్ని పురస్కరించుకుని పృథ్వీరాజ్ గారు దేవస్థానాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులతో సమావేశమై విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవ ఏర్పాట్లు, దేవస్థాన నిర్మాణం, అభివృద్ధి పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం దేవస్థాన అభివృద్ధికి తనవంతు సహకారంగా రూ.7,00,116 (ఏడు లక్షల నూట పదహారు రూపాయలు) విరాళాన్ని ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. దేవస్థాన నిర్మాణం, అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావడం తనకు ఎంతో సంతోషంగా ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా పృథ్వీరాజ్ గారు మాట్లాడుతూ.. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, ఆధ్యాత్మిక విలువలకు







దేవాలయాలు ప్రతీకలని అన్నారు. దేవాలయాలు కేవలం ప్రార్థనా మందిరాలే కాకుండా భక్తి, ఐక్యత, సేవాభావం, సామాజిక సమైక్యతను పెంపొందించే పవిత్ర ఆధ్యాత్మిక కేంద్రాలని పేర్కొన్నారు. దేవాలయాల పరిరక్షణ, అభివృద్ధి ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని, ధార్మిక, ఆధ్యాత్మిక కార్యక్రమాల నిర్వహణలో భక్తులు, దాతలు తమవంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తులోనూ దేవాలయాల అభివృద్ధికి, ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలకు తన సహాయ సహకారాలు నిరంతరం కొనసాగిస్తానని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు పృథ్వీరాజ్ గారిని శాలువాతో సత్కరించి, దేవస్థాన అభివృద్ధికి ఆయన అందించిన రూ.7,00,116 విరాళానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆయన అందించిన విరాళం దేవస్థాన అభివృద్ధి పనులకు ఎంతగానో తోడ్పడుతుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, ప్రముఖులు, అయ్యప్ప స్వామి భక్తులు, వీణ= యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నూతన తాజు ధాబా--2 ప్రారంభోత్సవ వేడుకల్లో పాల్గొన్న దేశ్ పాండేలి



మహాన్ న్యూస్ సంగారెడ్డి ప్రతినిధి నవంబర్ :12 సంగారెడ్డి జిల్లా పరిధిలోని మల్కాపూర్--చింతల్ ప్రాంతంలో ముంబై జాతీయ రహదారి పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన తాజు ధాబా--2 ప్రారంభోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గౌరవనీయులు శ్రీ రాజేశ్వర్ రావు దేశ్ పాండే గారు హాజరై ప్రారంభోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తాజు ధాబా నిర్వాహక కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వ్యాపార రంగంలో మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తాజు ధాబా కుటుంబ సభ్యులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొని వేడుకను విజయవంతం చేశారు.

మహాన్ న్యూస్

సోనియాగాంధీబిపుస్తకంబివాస్తవాలు -2

The BJP government had lost a confidence vote by a single vote after AIADMK chief J Jayalalithaa withdrew support. The Congress, then the largest opposition party, began reaching out to regional parties and the Left to explore the possibility of forming an alternative government.

ALSO READ | 'Indira Gandhi Was Moved To Tears': Sonia Gandhi Recounts Op Blue Star In Memoir, Triggers Political Row

Sonia writes that the Congress and its allies had the support of 233 MPs, while several others had assured them of backing. With the majority mark in the 543-member Lok Sabha at 272, she believed the remaining numbers could be secured.

How Vajpayee Government Was Defeated By A Single Vote In 1999

By M R Subramani

Published: 16th Aug, 2018 at 8:44 PM

Vajpayee will go down in Indian history, among a lot of other things, as a prime minister who lost Parliament's trust by a single vote. Here's how that came about.

Records show 17 April 1999 as a day when the Atal Bihari Vajpayee government lost the confidence of Parliament by a single vote (269-270). But what many might not know is the role of a couple of persons from Tamil Nadu in bringing down Vajpayee again in 13 months time. The first time, he had to quit within 13 days of assuming power, knowing well he wouldn't get the required support to keep his government going.

Sonia Gandhi, in the headlines for her memoir, has revisited one of the most uncertain moments of her early political career, recalling how she walked into Rashtrapati Bhavan in 1999 to stake claim to form the government, confident that the numbers would eventually add up, only to find that the promised support never materialised.



Sonia Gandhi looks back on 1999 when Congress attempted to put together an alternative government following the fall of the Atal Bihari Vajpayee-led government. (PTI)

నవంబర్ 12. ఎం.నవీన్ మోహన్ న్యూస్ ప్రతినిధి.9966132767. సోనియా గాంధీ రాసిన తాజా పుస్తకం లో తనకు ప్రధానమంత్రి పదవిపై ఎన్నడూ ఆశ లేదని, 2004లో దేశ ప్రయోజనాల దృష్ట్యా, లౌకిక శక్తులను ఏకం చేయడానికి తాను ఆ పదవిని త్యాగం చేశానని పేర్కొన్నారు. అయితే, 1999లో ఆమె ప్రధాని కావడానికి గట్టిగా ప్రయత్నించి విఫలం అయి, 2004లో ప్రధాని అయ్యే అవకాశం లేదు అని తెలిసి సింపతీ కోసం త్యాగం కార్డ్ ఉపయోగించారా?వాస్తవం ఏమిటి? అది ?1999 సం. ఏప్రిల్ 17వ తేదీ. ఆ రోజు అటల్ బిహారీ వాజ్‌పేయి నేతృత్వంలోని ఎన్‌డీఏ (చీఫూా) ప్రభుత్వం విశ్వాస పరీక్షను ఎదుర్కొన్న రోజు. ?అప్పటికే ఒడిశా ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన గిరిధర్ గమాంగ్, తన లోక్‌సభ సభ్యత్వానికి ఇంకా రాజీనామా చేయలేదనే సాంకేతిక కారణంతో లోక్ సభకు వచ్చి వాజ్‌పేయి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటు వేశారు. పార్లమెంటరీ సంప్రదాయాలకు ఇది విరుద్ధమని అప్పట్లో తీవ్ర విమర్శలు వచ్చాయి. సరిగ్గా అదే ఒక్క ఓటు తేడాతో (269-270) వాజ్‌పేయి ప్రభుత్వం కుప్పకూలింది. వాజపాయ్ ప్రభుత్వం పడిపోయిన 4రోజుల్లోనే అంటే 1999 ఏప్రిల్ 21వ తేదీ నాడే సోనియా రాష్ట్రపతి కె.ఆర్. నారాయణన్‌ను కలిసి "మాకు 272 మంది సభ్యుల మద్దతు ఉంది, ఇంకా వస్తున్నారు" అని ఆమె ప్రకటించారు. ?కానీ, వాస్తవానికి ఆ సమయానికి కాంగ్రెస్ వద్ద తగినంత సంఖ్యాబలం లేదు. సమాజ్‌వాదీ పార్టీ అధినేత ములాయం సింగ్ యాదవ్ మద్దతును ఆమె ముందుగానే ఊహించుకున్నారు. కానీ ములాయం సింగ్ మద్దతు ఇవ్వడానికి నిరాకరించడంతో ఆమె లెక్కలు తప్పాయి. మరోవైపు, సొంత పార్టీలోనే లోక్‌సభ ప్రతిపక్ష నేతగా ఉన్న శరద్ పవార్‌ను కనీసం సంప్రదించకుండా నేరుగా రాష్ట్రపతి వద్దకు వెళ్లడం, ఆ తర్వాత ఆమె విదేశీ మూలాల అంశంపై పవార్, పి.ఎ. సంగ్మా, తారిఖ్ అన్వర్ తిరుగుబాటు చేయడం వంటి పరిణామాలు ఆమె ప్రధాని ఆశలకు అడ్డుకట్ట వేశాయి. అందుకే ?2004లో చేసింది త్యాగమా? లేక రాజకీయ నివార్యతా? ?1999లో తగిన సంఖ్యాబలం లేకపోయినా ప్రధాని పీఠాన్ని అధిష్టించడానికి అంతగా ప్రయత్నించిన నాయకురాలు, 2004లో యూపీఏ (ఖూూ) కూటమికి స్పష్టమైన మెజారిటీ వచ్చిన తర్వాత ఆ పదవిని ఎందుకు వదులుకుంటారు??? ?అయితే, 1999లో శరద్ పవార్ లేవనెత్తిన "విదేశీ మూలాల" అంశం 2004 నాటికి సుష్మా స్వరాజ్, ఉమాభారతి వంటి బీజేపీ నేతల తీవ్ర స్థాయి ప్రచారంతో రూపంలో మరింత బలపడింది. ఒకవేళ తాను ప్రధాని అయితే ప్రభుత్వం నిరంతర వివాదాల్లో చిక్కుకునే ప్రమాదం ఉందని, ప్రభుత్వ మనుగడపై భయంతో ఆమె వెనక్కి తగ్గారు తప్ప ప్రధాని పదవిపై వ్యామోహం లేక కాదు. అందుకే ఆ ప్రధాని పదవి పై దాని అధికారాలపై వ్యామోహం తోనే రాజ్యాంగం చెప్పని, స్వతంత్రం వచ్చాక ఎప్పుడూ లేని విధంగా, ప్రధానికి సలహా మండలి అనే పేరుతో 'నేషనల్ అడ్వైజరీ కౌన్సిల్ (చీూజ)' అనే రాజ్యాంగేతర సంస్థ ఏర్పాటు చేసి దాని చైర్‌పర్సన్‌గా, ప్రభుత్వ ప్రభుత్వ చర్యలకు ఏ మాత్రం బాధ్యత వహించనవసరం లేకుండా కానీ అదే సమయంలో ప్రభుత్వంపై పూర్తి నియంత్రణ కలిగి ఉండే "సూపర్ ప్రధాని మంత్రి" పదవి ద్వారా అధికారాన్ని పరోక్షంగా చెలాయించారు. ?1999లో ఒక్క ఓటు కోసం పార్లమెంటరీ సంప్రదాయాలను పక్కనపెట్టి, తగిన సంఖ్యాబలం లేకపోయినా 272 మంది ఎంపీలు ఉన్నారని ప్రకటించడం అనేది అధికార పీఠం పట్ల ఉన్న తీవ్ర ఆకాంక్షకు నిదర్శనం కాదా? పూర్తి అవకాశం లేనప్పుడే ప్రధాని కావడానికి 1999లో అంత గట్టిగా ప్రయత్నించిన వ్యక్తి 2004లో చేసింది త్యాగం అంటే ఎవరు నమ్ముతారు?

పిల్లలు చిన్నగా ఉన్నప్పుడు తండ్రి చనిపోతే, ఆ తల్లి కష్టాలు ఎలా ఉంటాయో నాకు తెలుసులి



మహాన్ న్యూస్ సంగారెడ్డి ప్రతినిధి నవంబర్ :12 అది మా అమ్మనుంచి తెలుసుకున్నా అందుకే సోనియాగాంధీ ఆత్మకథ పైన సినిమాను తీయాలని నిర్ణయించుకున్నా సీఎం రేవంత్, టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్, సన్నిహిత మంత్రులతో ఈ సినిమాపై చర్చిస్తా వచ్చే ఏడాది డిసెంబర్ 9 నాటికి సినిమా విడుదల చేస్తా ఈ సినిమాలో నా నిజ జీవిత పాత్రా ఐదు నిమిషాలు ఉంటుంది సోనియాగాంధీ తన జీవిత ప్రయాణాన్ని పుస్తకంలో ఆవిష్కరించారు

ఇందిర, రాజీవ్‌ల ఆదర్శాలను దృష్టిలో పెట్టుకుని పార్టీని నడిపిన, ప్రజాసేవ చేసిన చరిత్ర ఆమెది ప్రతి మహిళను తల్లిగా భావించాలంటూ ఆరెస్సెస్ నేతలు ప్రసంగాలు చేస్తారు సోనియాను మాత్రం విమర్శిస్తారు ఇదేనా వారి సిద్ధాంతం? తెలంగాణ ఇచ్చిన సోనియా.. ఆ విషయాన్ని పుస్తకంలో రాసుకోవాలా? తీసుకున్న మనం సోనియా గురించి రాయాలి టీఆర్ఎస్ నేతలకు ఈ మాత్రం ఆలోచన లేదా? మంచి కుటుంబం నుంచి వచ్చిన బోయిన్ పల్లి వినోద్ కుమార్ ఇలాంటి చీప్ పాలిటిక్స్ చేయడం తగదు మూడు సార్లు ప్రధానిగా అవకాశం వచ్చినా దూరపు ఆలోచనతో సోనియా తిరస్కరించారు పీవీ, మన్మోహన్‌లను ప్రధానులను చేశారు వైఎస్ఆర్, రోశయ్య, కిరణ్‌కుమార్ రెడ్డి, కెసిఆర్ , రేవంత్ రెడ్డిలు సీఎం లు కావడానికి కారణం సోనియానే కంగనా రనౌత్ లీడర్ కాదు..యాక్టర్

మామిడి తోటల్లో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు



మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక తేది :12-11-2026 నిర్మల్ జిల్లా ప్రతినిధి నల్లోల్ల లక్ష్మణ్. బస్సపల్లి గ్రామం దిలావర్పూర్ మండలం లో ఉద్యాన అధికారి శ్రీమతి సాదుల మౌనిక మామిడి తోటలను పరిశీలించారు. రైతులు పూతకు ముందు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలిపారు. పూతకు రెండు నెలల ముందు నీటి ఎద్దడి కి గురిచేసి మొగ్గ దశలో నీరు ఇచ్చి ఎరువులు వేయడం ద్వార పూత ఒకేసారి రావడానికి అవకాశముందన్నారు. పూత సమయం లో పురుగు మందుల పిచికారీ చేయవద్దన్నారు. పూత కు ముందే సస్య రక్షణ చర్యలు చేపట్టాలని సూచించడం జరిగింది.

శత్రువుకు కోలుకునే అవకాశం ఇవ్వొద్దు..

న్యూఢిల్లీ: మారుతున్న ప్రపంచ యుద్ధ పరిస్థితులకు అనుగుణంగా భారత త్రివిధ దళాలు తమ రక్షణ, దాడి సామర్థ్యాలను మరింత బలోపేతం చేసుకోవాలని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సూచించారు. శత్రువుకు కోలుకునేందుకు, ప్రతిస్పందించేందుకు అవకాశం ఇవ్వకుండా సమర్థవంతంగా ఎదురుదాడి చేసే సామర్థ్యాన్ని పెంచుకోవాలని పిలుపునిచ్చారు. అదే సమయంలో శత్రువుల నుంచి ఎదురయ్యే ఆకస్మిక దాడులను ముందుగానే గుర్తించి తిప్పికొట్టేలా నిఘా వ్యవస్థలను పటిష్ఠం చేసుకోవాలని స్పష్టం చేశారు. ఢిల్లీలో నిర్వహించిన భారత వైమానిక దళ (ఐఏఎఫ్) కమాండర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆధునిక యుద్ధ రంగంలో చోటుచేసుకుంటున్న పరిణామాలు, భవిష్యత్ రక్షణ వ్యూహాలు, సాంకేతిక పరిజ్ఞానం వినియోగంపై కీలక సూచనలు చేశారు.

యుద్ధ రంగంలో కొత్త సవాళ్లు

ప్రస్తుత యుద్ధాలు సంప్రదాయ సరిహద్దులకే పరిమితం కావడం లేదని రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. ఎలక్ట్రానిక్ వార్‌ఫేర్, సైబర్ దాడులు, అంతరిక్ష రంగాల్లోనూ యుద్ధ కార్యకలాపాలు విస్తరిస్తున్నాయని వివరించారు. ఈ నేపథ్యంలో క్షిపణులు, డ్రోన్లు, అధునాతన ఆయుధ వ్యవస్థల వినియోగం కీలకంగా మారిందన్నారు. అభివృద్ధి చెందుతున్న యుద్ధ రంగాలకు అనుగుణంగా ప్రత్యేక వ్యూహాలు, కార్యాచరణ విధానాలను రూపొందించుకోవాలని సూచించారు.

డ్రోన్ల దాడులను ఎదుర్కొనేలా సిద్ధం కావాలి

రష్యా–ఉక్రెయిన్, ఇజ్రాయెల్–హమాస్ ఘర్షణలను ప్రస్తావించిన రక్షణ మంత్రి.. ఆధునిక యుద్ధాల్లో డ్రోన్లు, గగనతల రక్షణ వ్యవస్థలు ఎంత కీలకంగా మారాయో వివరించారు. ఆత్మాహుతి డ్రోన్లు, నిఘా డ్రోన్లు, డ్రోన్ వ్యతిరేక కార్యకలాపాలు సైనిక బలగాలకు కొత్త సవాళ్లను విసురుతున్నాయని చెప్పారు. వీటిని సమర్థంగా ఎదుర్కొనేందుకు ప్రత్యేక కౌంటర్ డ్రోన్ విధానాలను అభివృద్ధి చేయాలని సూచించారు.

ఆపరేషన్ సింధూర్‌పై ప్రశంసలు

ఆపరేషన్ సింధూర్ సమయంలో భారత త్రివిధ దళాలు ప్రదర్శించిన సమన్వయం, పరస్పర సహకారాన్ని రాజ్‌నాథ్ సింగ్ ప్రత్యేకంగా ప్రశంసించారు. ఆపరేషన్ సమయంలో, ఆ తర్వాత కూడా భారత వైమానిక దళం అనుసరించిన వ్యూహాలు, కార్యాచరణ విధానాలు సమర్థంగా ఉన్నాయని అభినందించారు. అప్పగించిన బాధ్యతలను విజయవంతంగా నిర్వహించడంలో వాయుసేన సిబ్బంది ప్రదర్శించిన వృత్తి నైపుణ్యం, సంయమనం, విచక్షణ ప్రశంసనీయమని పేర్కొన్నారు.

సాంకేతిక నైపుణ్యాలకు ప్రాధాన్యం

భవిష్యత్ యుద్ధాల్లో కేవలం యుద్ధ విమానాల సంఖ్య మాత్రమే విజయాన్ని నిర్ణయించదని రక్షణ మంత్రి స్పష్టం చేశారు. సాంకేతిక పరిజ్ఞానం, వేగవంతమైన నిర్ణయాలు, కచ్చితమైన ప్రణాళికలు, సమర్థవంతమైన కార్యాచరణ కూడా కీలకమని చెప్పారు. కొత్తగా చేరుతున్న యువ సిబ్బందిలో ఉన్న సాంకేతిక పరిజ్ఞానం, నైపుణ్యాలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని సూచించారు. సిబ్బందికి ఆధునిక సాంకేతికతలపై నిరంతర శిక్షణ అందించాలని ఐఏఎఫ్‌కు పిలుపునిచ్చారు.

త్రివిధ దళాల మధ్య సమన్వయమే కీలకం

భవిష్యత్ రక్షణ వ్యూహాల్లో సైన్యం, నౌకాదళం, వైమానిక దళం మధ్య సమన్వయం మరింత బలోపేతం కావాలని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. ఉమ్మడి కార్యాచరణ, సమగ్ర

వ్యవసాయ రంగంలో ఆధునిక విప్లవం రావాలి..

అప్పుడే వికసిత్ భారత్ సాధ్యం

న్యూఢిల్లీ: వ్యవసాయ రంగాన్ని ఆధునీకరించి, సాగు విధానాలను సాంకేతికతతో అనుసంధానం చేసి, రైతులను ఆర్థికంగా బలోపేతం చేసినప్పుడే వికసిత్ భారత్ లక్ష్యాన్ని సాధించగలమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. వ్యవసాయం కేవలం ఆహార ఉత్పత్తికే పరిమితం కాదని, దేశ ఆర్థిక వ్యవస్థకు, సంస్కృతికి, గ్రామీణ సామాజిక జీవితానికి వెన్నెముకగా నిలుస్తోందని పేర్కొన్నారు. గురువారం నిర్వహించిన భారత్ అగ్రికల్చర్ కాన్ఫరెన్స్‌లో ఆయన ప్రసంగిస్తూ వ్యవసాయ రంగంలో సాధించిన పురోగతిని వివరించారు. రైతుల ఆదాయాన్ని పెంచడంతో పాటు వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, కొత్త సాగు పద్ధతులు, అనుబంధ రంగాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరాన్ని నొక్కిచెప్పారు.

దశాబ్దంలో నాలుగు శాతానికి పైగా వ్యవసాయ వృద్ధి

ఎర్రకోట నుంచి స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా చేసిన ప్రసంగాన్ని గుర్తుచేసిన ప్రధాని మోదీ.. వికసిత్ భారత్ నిర్మాణానికి తాను గుర్తించిన ఏడు ప్రధాన బలాల్లో వ్యవసాయం కూడా ఒకటని తెలిపారు. గత దశాబ్దంలో దేశ వ్యవసాయ రంగం సగటున నాలుగు శాతానికి పైగా వృద్ధి సాధించిందని చెప్పారు. స్వాతంత్ర్యం తర్వాత ఇంతటి వృద్ధిని సాధించిన తొలి దశాబ్దం ఇదేనని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పేదరికం గణనీయంగా తగ్గిందని, ప్రపంచ బ్యాంకు ఇటీవల విడుదల చేసిన అధ్యయనాన్ని ప్రస్తావిస్తూ గత 12 నుంచి 13 ఏళ్లలో భారత్‌లో సుమారు 50 కోట్ల మంది ప్రజలు పేదరికం నుంచి బయటపడ్డారని వివరించారు. రైతులు, వ్యవసాయ కూలీల జీవన ప్రమాణాలు మెరుగుపడటం ఈ మార్పులో కీలక పాత్ర పోషించిందని పేర్కొన్నారు.

వ్యవసాయ ఎగుమతుల్లో భారత్ సత్తా

భారత్ నుంచి ప్రతి సంవత్సరం రూ.4 లక్షల కోట్లకు పైగా



విలువైన వ్యవసాయ ఉత్పత్తులు విదేశాలకు ఎగుమతి అవుతున్నాయని మోదీ తెలిపారు. పాలు, పప్పుధాన్యాలు, జనపనార, బియ్యం, చిరుధాన్యాల ఉత్పత్తిలో ప్రపంచంలోనే భారత్ అగ్రస్థానంలో ఉందని చెప్పారు. గోధుమలు, పత్తి, పండ్లు, కూరగాయల ఉత్పత్తిలో రెండో స్థానంలో కొనసాగుతోందని వివరించారు. చేపల ఉత్పత్తిలోనూ ప్రపంచంలో రెండో స్థానంలో ఉన్నామని పేర్కొన్నారు.

ఈ గణాంకాలు కేవలం ఉత్పత్తి వివరాలు మాత్రమే కాదని, భారతీయ రైతుల సామర్థ్యానికి నిదర్శనమని ప్రశంసించారు. వ్యవసాయ ఎగుమతుల పెరుగుదలతో రైతులకు అంతర్జాతీయ మార్కెట్లలో అవకాశాలు విస్తరిస్తున్నాయని తెలిపారు.

అనుబంధ రంగాల్లోనూ అద్భుత పురోగతి

వ్యవసాయంతో పాటు పాడి పరిశ్రమ, కోళ్ల పెంపకం, మత్స్య సంపద, తేనెటీగల పెంపకం, ఉద్యానవన రంగాల్లోనూ గత పదేళ్లలో గణనీయమైన వృద్ధి నమోదైందని ప్రధాని వివరించారు.

పాల ఉత్పత్తి: గత పదేళ్లలో దాదాపు 70 శాతం పెరుగుదల.

గుడ్ల ఉత్పత్తి: సుమారు 90 శాతం వృద్ధి.

మత్స్య ఉత్పత్తి: రెట్టింపునకు పైగా పెరుగుదల.

తేనె ఉత్పత్తి: 80 వేల టన్నుల నుంచి 1.50 లక్షల టన్నులకు పెరుగుదల.

తేనెటీగల పెంపకం ద్వారా దేశంలో స్వీట్ రివల్యూషన్‌కు కొత్త అవకాశాలు ఏర్పడ్డాయని మోదీ పేర్కొన్నారు. వ్యవసాయ అనుబంధ రంగాలను ప్రోత్సహించడం ద్వారా రైతులకు అదనపు ఆదాయ మార్గాలు అందుబాటులోకి వస్తున్నాయని వివరించారు.

రైతుల కోసం డీజిల్ ధరల భారాన్ని తగ్గించాం

పశ్చిమాసియాలో యుద్ధ పరిస్థితులు, అంతర్జాతీయంగా ముడి చమురు ధరల పెరుగుదల నేపథ్యంలో రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు ప్రభుత్వం తీసుకున్న చర్యలను మోదీ ప్రస్తావించారు. ముడి చమురు ధరలు బ్యారెల్‌కు 70 డాలర్ల నుంచి 122 డాలర్లకు పెరిగిన సమయంలో దేశంలో డీజిల్ ధరలను భారీగా పెంచాల్సిన పరిస్థితి ఏర్పడిందని వివరించారు. అయితే రైతులపై భారం పడకుండా ప్రభుత్వం జోక్యం చేసుకుందని తెలిపారు. డీజిల్ ధర లీటరుకు రూ.50 వరకు పెంచాల్సిన పరిస్థితి ఉన్నప్పటికీ, కేవలం రూ.7 మాత్రమే పెంచి మిగిలిన రూ.43 భారాన్ని ప్రభుత్వం భరించిందని చెప్పారు. పొరుగు దేశాల్లో డీజిల్ ధరలు 40 నుంచి 50 శాతం వరకు పెరిగినప్పటికీ భారత్‌లో ఆ స్థాయిలో పెరగకుండా చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. ఈ క్రమంలో ప్రభుత్వం ప్రతి నెలా సుమారు రూ.14 వేల కోట్ల భారాన్ని భరిస్తోందని మోదీ వెల్లడించారు.

రైతుల సాధికారతే ప్రధాన లక్ష్యం

వ్యవసాయాన్ని ఆధునీకరించడంతో పాటు రైతులకు మెరుగైన సాంకేతిక పరిజ్ఞానం అందించడం, సాగు ఖర్చులు తగ్గించడం, పంటలకు మెరుగైన మార్కెటింగ్ అవకాశాలు కల్పించడం వంటి అంశాలపై దృష్టి పెట్టాలని ప్రధాని సూచించారు. వ్యవసాయ ఉత్పాదకత పెరిగితేనే రైతుల ఆదాయం మెరుగుపడుతుందని, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. దేశ అభివృద్ధిలో రైతుల పాత్ర అత్యంత కీలకమని, వ్యవసాయ రంగం బలపడినప్పుడే భారత్ ప్రపంచ ఆర్థిక శక్తిగా ఎదగడంతో పాటు వికసిత్ భారత్ లక్ష్యాన్ని చేరుకోగలదని మోదీ స్పష్టం చేశారు.